# సూర్య ఉదయం

ప్రతి పదం... ప్రజా శ్రేయస్కరం

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

సూర్య ఉదయం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర పదేశ్ ,తెలంగాణలో అన్ని నియోజకవర్గ, కేంద్రాలలో అసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడునుపూర్తి వివరాలకు సంప్రదించండి.

ఐడి కార్డు ఉచితం

యం.సునిల్ కుమార్

సూర్య ఉదయం తెలుగు దిన పత్రిక ఎడిటర్

సెల్ : 08512 254632



ఎడిటర్ : యం. సునీల్ కుమార్ సంపుటి : 08 సంచిక : 148 శనివారం 02 - 05 - 2026 పేజిలు : 08 వెల రూ. 5 రూ/

Published From Kurnool : Circulated at VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam,Chittoor, Kurnool, Kadapa, Anantapuram, Hyderabad




2 లో

## విశాఖ ఉక్కుకు మరో భారీ ఊరట

- రూ. 8,097 కోట్ల అదనపు ప్యాకేజీకి కేంద్రం సిద్ధం!
- ఇప్పటికే తొలి దశలో రూ. 11,440 కోట్ల ప్యాకేజీ అందించిన కేంద్రం
- రెండో దశ ప్యాకేజీ ఫైల్ ను ఇప్పటికే క్లియర్ చేసిన కుమారస్వామి
- విశాఖ ప్లాంట్ లో గణనీయంగా పెరిగిన ఉత్పత్తి, అమ్మకాలు

# ఎన్నికల హామీ మేరకు విద్యుత్ ఛార్జీల తగ్గింపు

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- మేడే కార్యక్రమం వేదికగా వైసీపీపై సీఎం తీవ్ర విమర్శలు
- వైసీపీ అధినేతకు మానసిక సమస్య ఉంది
- అది వైసీపీ కాదు గొడ్డలి పార్టీ అని ఎద్దేవా
- పవన్, లోకేష్‌ల పనితీరుపై సీఎం ప్రశంసలు
- ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల నుంచే నివేదికలు స్వీకరిస్తామని ప్రకటన



**అమరావతి :**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా కృష్ణా జిల్లా పమిడిముక్కలలో ఏర్పాటు చేసిన 'ప్రజా వేదిక' సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఉన్నది వైసీపీ కాదని, అదో గొడ్డలి పార్టీ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులు రాజకీయాలకు పనికిరారని, వైసీపీ అధినేతకు మానసిక సమస్యలు ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు. తాము ప్రజాధనంతో నిర్మించిన ప్రజావేదికను రెండు గంటల్లో కూల్చివేయడమే వారి విధ్వంసకర మనస్తత్వానికి నిదర్శనమని ఆరోపించారు. తాము రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే, ఆ పార్టీ అధికారంలోకి వచ్చి విధ్వంసం సృష్టించిందని మండిపడ్డారు.గడచిన 22 నెలలుగా తమ కూటమి ప్రభుత్వం.. గత పాలనలో ధ్వంసమైన వ్యవస్థలను పునర్నిర్మిస్తూ ఏపీకి పునర్వైభవం తెచ్చేందుకు కృషి చేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తున్నామని, భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లోనూ ఛార్జీలు పెంచబోమని మరోసారి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రజలపై ఏకంగా 9 సార్లు విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపిందని - మిగతా 2 లో



# ఏపీలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులకు కళ్లెం

- 80కిలోమీటర్లు దాటితే అడ్డంగా దొరికిపోతారు!
- ఏపీలో ప్రైవేట్ బస్సుల ప్రమాదాలపై ప్రభుత్వం సీరియస్
- ట్రావెల్స్ బస్సులకు గంటకు 80 కిలోమీటర్ల వేగ పరిమితి
- జీపీఎస్ ద్వారా బస్సుల వేగాన్ని పర్యవేక్షిస్తున్న రవాణా శాఖ
- నిబంధనలు అతిక్రమించి అతివేగంగా వెళ్తే బస్సులను సీజ్ చేస్తున్న అధికారులు
- అధికారుల చర్యలతో ట్రాక్‌లోకి వస్తున్న ట్రావెల్స్ యాజమాన్యాలు

**అమరావతి :**

ఏపీలో ఇటీవల జరిగిన వరుస ప్రైవేట్ బస్సు ప్రమాదాలు తీవ్ర విషాదాన్ని నింపిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రవాణా శాఖ అధికారులు రంగంలోకి దిగారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల అతివేగానికి కళ్లెం - మిగతా 2 లో

# అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాను పట్టుకున్న ఎన్‌సీబీ

- ముంబయిలో రూ.1,745 కోట్ల కొకైన్ స్వాధీనం
- ముంబయిలో రూ.1,745కోట్ల 349కిలోల హై-గ్రేడ్ కొకైన్‌ను స్వాధీనం
- డ్రగ్స్ ముఠాలను నిర్దాక్షిణ్యంగా అణిచివేస్తామన్న అమిత్ షా
- సలీండోలాను భారత్‌కు తరలించిన కొన్నిరోజులకే భారీగా డ్రగ్స్ స్వాధీనం



**ఢిల్లీ :**

అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాను పట్టుకున్నట్లు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ముంబయిలో 1,745కోట్ల విలువైన 349కిలోల హై-గ్రేడ్ కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు అమిత్ షా ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. మాదకద్రవ్యాలను సరఫరా చేసే ముఠాలను నిర్దాక్షిణ్యంగా అణిచివేయాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు చెప్పారు. ఎన్‌సీబీ ఓ చిన్న సరుకు ఆధారంగా వెళ్లి భారీ డ్రగ్స్ నెట్‌వర్క్‌ను ఛేదించటం 'బాటమ్-టు-టాప్' విధానానికి ఓ అద్భుత ఉదాహరణ అని అమిత్ షా పేర్కొన్నారు. దీనిని ఒక అంతర్జాతీయ డ్రగ్ కార్టెల్‌పై సాధించిన ఒక పెద్ద విజయంగా ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా ఎన్‌సీబీ బృందాన్ని అభినందించారు. దావూద్ ఇబ్రహీం ప్రధాన అనుచరుడు, డ్రగ్ ట్రాఫికర్ సలీం డోలాను తుర్కియే నుంచి భారత్‌కు తరలించిన కొన్నిరోజులకే భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టుబడటం చర్చనీయాంశంగా మారింది."మాదకద్రవ్యాల ముఠాను నిర్దాక్షిణ్యంగా అణచివేయడానికి నిశ్చయించుకున్నాం. ముంబయిలో రూ.1,745 కోట్ల విలువైన 349 కిలోల అత్యంత నాణ్యమైన కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నాం. ఫలితంగా ప్రధాన అంతర్జాతీయ మాదకద్రవ్యాల ముఠాపై నార్కోటిక్స్ బ్యూరో ఉక్కుపాదం మోపింది. ఇది బాటమ్ టు టాప్ విధానానికి ఒక ఉదాహరణ. ఈ విధానంలో ఏజెన్సీ ఒక చిన్న సరుకును గుర్తించి దాని ఆధారంగా ఒక భారీ నెట్‌వర్క్‌ను పట్టుకుంది. ఈ అద్భుతమైన విజయానికి ఎన్‌సీబీ బృందానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభినందనలు తెలిపారు.ఇదిలా ఉండగా మోస్ట్ వాంటెడ్ డ్రగ్ స్మగ్లర్, దావూద్ ఇబ్రహీం ప్రధాన అనుచరుడు మహ్మద్ సలీం డోలాను భారత్‌కు అప్పగించింది - మిగతా 2 లో



2 లో

## ఈ ఒక్క ఏడాదే రూ.2 లక్షల కోట్ల కొత్త ఆస్తులు

- అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ సంచలన ప్రకటన
- ఈ ఏడాది కొత్తగా రూ.2 లక్షల కోట్ల విలువైన ఆస్తుల సమీకరణ
- 35 ఏళ్లలో సాధించిన వృద్ధిని ఈ ఒక్క ఏడాదే అందుకుంటామని వెల్లడి
- దేశ నిర్మాణంలో భాగంగా పలు కీలక ప్రాజెక్టులు చేపడుతున్నామని స్పష్టీకరణ

# బెంగాల్‌లో నేడు 15 చోట్ల రీపోలింగ్

- పశ్చిమ బెంగాల్‌లోని 15 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్‌కు ఈసీ ఆదేశం
- ఎన్నికల అక్రమాలపై అందిన నివేదికలతో ఈ నిర్ణయం
- మగ్రాహట్‌లో 11, డైమండ్ హార్బర్‌లో 4 బూత్‌లలో మళ్లీ పోలింగ్
- ఫల్టా నియోజకవర్గంలోనూ 30 బూత్‌లలో రీపోలింగ్ జరిగే అవకాశం
- ఈవీఎం బటన్‌పై వచ్చిన ఫిర్యాదుతో ప్రత్యేక పరిశీలకుడి విచారణ



**పశ్చిమ బెంగాల్ :**

పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లాలో ఎన్నికల అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. మగ్రాహట్ (పశ్చిమ్), డైమండ్ హార్బర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 15 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలని శుక్రవారం ఆదేశించింది. పోలింగ్ రోజున ఈ కేంద్రాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని రిటర్నింగ్ అధికారులు, జనరల్ అబ్జర్వర్లు ఇచ్చిన నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. రీపోలింగ్ జరగనున్న 15 బూత్‌లలో 11 మగ్రాహట్ (పశ్చిమ్) నియోజకవర్గంలో ఉండగా, మిగిలిన 4 డైమండ్ హార్బర్ పరిధిలో ఉన్నాయి.ఇదిలా ఉండగా, ఇదే జిల్లాలోని ఫల్టా అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా దాదాపు 30 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ జరిగే అవకాశం ఉందని - మిగతా 2 లో



2 లో

## ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన మేడే గిఫ్ట్ ఇదే

- కేటీఆర్ చురక
- ఎన్నికలు పూర్తికాగానే పెట్రోల్, గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడం అలవాటుగా మారిందని విమర్శ
- రూపాయి పాతాళానికి పడిపోతుంటే, సిలిండర్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయన్న కేటీఆర్
- రాహుల్ గాంధీ ఆటో ఎక్కితే, ఆ డ్రైవర్ తన రెండు ఆటోలు అమ్ముకున్నాడని వ్యాఖ్య

# టీఆర్ఎస్ గూటికి మాజీ మంత్రి బోడ జనార్ధన్

- కవితతో భేటీ!
- కవిత పార్టీలోకి మొదలైన చేరికలు
- టీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్నట్లు ప్రకటించిన జనార్దన్
- టీడీపీ నుంచి వరుసగా నాలుగు సార్లు గెలిచిన ఘనత
- బోడ జనార్దన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత అనుభవజ్ఞుడైన నాయకుడిగా పేరుగాంచారు



**హైదరాబాద్ :**

కవిత కొత్త పార్టీ టీఆర్ఎస్ లోకి చేరికలు మొదలయ్యాయి. సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ మంత్రి బోడ జనార్దన్ టీఆర్ఎస్ లో చేరనున్నారు.బంజారాహిల్స్ లోని పార్టీ కార్యాలయంలో కవితతో జనార్దన్ భేటీ అయ్యారు. కవితతో భేటీ అనంతరం బోడ జనార్దన్ మాట్లాడుతూ, త్వరలోనే తన అనుచరవర్గంతో కలిసి అధికారికంగా పార్టీలో చేరతానని వెల్లడించారు. ముఖ్యంగా సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలో టీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి, పార్టీ విస్తరణకు తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.బోడ జనార్దన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత అనుభవజ్ఞుడైన నాయకుడిగా పేరుగాంచారు. మంచిర్యాల - మిగతా 2 లో

# అంతిమంగా సామాన్యుడిపై భారం

- తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- వాణిజ్య సిలిండర్ ధరల పెంపు
- ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం
- అంతిమంగా సామాన్యుడిపై భారం పడుతుందని ఆందోళన
- హోటళ్లు, రెస్టారెంట్లు, వీధి వ్యాపారులకు ఆర్థిక భారమన్న మంత్రి
- ఎన్నికల తర్వాత ధరల పెంపు మోసం చేయడమేనని వ్యాఖ్య



**హైదరాబాద్ :**

కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలిండర్ ధరలు పెంచడం వల్ల ఆ ప్రభావం అంతిమంగా సామాన్యుడిపై పడుతుందని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. వాణిజ్య సిలిండర్ ధరను ఏకంగా రూ.993 పెంచారని, దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు, కేఫ్‌లు, వీధి వ్యాపారులు, బేకరీలపై పెను భారం పడుతుందని అన్నారు. ఇది సామాన్యులకు ఆర్థిక భారమే అన్నారు.ఐదు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచడమంటే ప్రజలను మోసం చేయడమేనని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే - మిగతా 2 లో

# సంపాదకీయం

## నరకం...



భారతదేశాన్ని డోనాల్డ్ ట్రంప్ నరకంతో పోల్చిన కొద్దిరోజుల్లోనే అమెరికా పెద్దలందరికీ ఆ సాయుధుడు ప్రత్యక్ష నరకం అంటే ఏమిటో చూపించాడు. వైట్‌హౌస్ కరస్పాండెంట్ల విందు ఘటనలో అధ్యక్ష ఉపాధ్యక్షులు, మంత్రులు, అధికారులు క్షేమంగా బయటపడటం సంతోషం కలిగిస్తోంది. యావత్ ప్రపంచాన్ని నిర్ఘాంత పరిచిన ఈ పరిణామానికి కారకుడు ట్రంప్ పరిభాషలో చెప్పుకోవాలంటే స్వర్గంలాంటి తమ దేశాన్ని నరకప్రాయం చేయడానికి అక్రమంగా సరిహద్దులు దాటివచ్చిన చొరబాటుదారుడేమీ కాడు. చక్కగా చదువుకొని, ఇంజనీరింగ్ పూర్తిచేసి, పలు పరిశోధనలు ప్రయోగాలు నిర్వహించి, ప్రస్తుతం ఉపాధ్యాయవృత్తిలో ఉన్న ముప్పైయేళ్ళ ఈ అమెరికన్‌ని, కమలా హారిస్ ఎన్నికల ప్రచారానికి ఓ పాతిక డాలర్లు విరాళంగా ఇచ్చినందువల్ల డెమోక్రాటిక్ పార్టీ సానుభూతిపరుడని అంటున్నారు.రెండేళ్ళలో ట్రంప్ మీద జరిగిన మూడవ హత్యాయత్నం ఇది. ఒక ఫైవ్‌స్టార్ హోటల్‌లో అమెరికా అధ్యక్ష ఉపాధ్యక్షులు పాల్గొంటున్న కార్యక్రమంలోకి ఒక సాయుధ దుండగుడు వసతి సైతం సంపాదించి లోపలకు రాగలగడం భద్రతావ్యవస్థ వైఫల్యం. కాల్పులు జరిగిన వెంటనే ట్రంప్, వాన్స్‌లను భద్రతా సిబ్బంది ఈడ్చుకెళ్ళినంత పనిచేశారు. తాను హీరోలాగా ప్రవర్తించానని, ఎవరికీ భయపడనని, ఈ పదవిలో ఉన్న ముప్పుగురించి తనకు తెలుసునని, ఘటన అనంతరం కూడా హోటల్‌లోనే భోజనం చేసి వెళతానని తాను భీకరంగా పోరాడానని ట్రంప్ తన రాజకీయ అవసరాల రీత్యా చాలా చెప్పుకున్నారు. అయినా, చివరకు సీక్రెట్ సర్వీసెస్ చెప్పినట్లుగానే చేశానన్నది ఆ వ్యాఖ్యల సారాంశం. రేటింగులు తీవ్రంగా పడిపోయిన తరుణంలో ఈ దాడి జరగడం ఆయనకు రాజకీయంగా మేలు చేస్తుంది. అరవైరోజుల ఇరాన్ యుద్ధంలో అరవైసార్లు మాటమార్చి, అర్థంలేని నిర్ణయాలతో ప్రపంచాన్నంతా ముంచిన ట్రంప్‌కు నవంబరు మధ్యంతర ఎన్నికల్లో ఈ దాడి ఉపకరించవచ్చు. కాలువెనక్కుతీసుకోలేక మిత్రదేశాలను ఆడిపోసుకుంటూ కాలంనెట్టుకొస్తున్న ట్రంప్‌ను అమెరికన్ కాంగ్రెస్‌లో బలాబలాలు తారుమారయ్యే పరిస్థితినుంచి బయటపడవేయవచ్చును. బుల్లెట్ దెబ్బకు రక్తమోడిన చెవి అధికారాన్ని చేరువచేసినట్టే ఈ ఘటన సైతం ఉపకరించవచ్చు.రిపబ్లికన్ అబ్రహాం లింకన్ నుంచి డెమోక్రాట్ జాన్ ఎఫ్ కెన్నడీ వరకూ నలుగురు అమెరికా అధ్యక్షులు అధికారంలో ఉండగా ప్రాణాలు కోల్పోయారు. ఇదే హోటల్‌లో నలభైఐదేళ్ళక్రితం రోనాల్డ్ రీగన్‌పై హత్యాయత్నం జరిగింది. అయితే, ఇటీవలికాలంలో అమెరికా సమాజంలో విద్వేషం, హింసాప్రవృత్తి మరింత హెచ్చి వరుస హత్యలు, హత్యాయత్నాలు జరుగుతున్నాయి. ప్రతీ వందమందికీ 120 తుపాకులున్న దేశంలో, ఆటోమేటిక్ రైఫిళ్ళతో సామూహిక హత్యాకాండలకు దిగడం ఎలాగూ ఉండగా, నాయకులను, రాజకీయ, సైద్ధాంతిక ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడం, ఆయా దేశాలు, జాతుల పట్ల తీవ్ర వివక్ష, వ్యతిరేకతలతో దాడులకు పాల్పడటం, చంపివేయడం బాగా పెరిగింది. దేశంలోకి వచ్చినవారంతా దొంగలు, దురాక్రమణదారులు అన్నతరహాలో ఇమ్మిగ్రేషన్ అధికారులే వ్యవహరిస్తున్నారు. ట్రంప్ విధానాలు, అమానవీయ వైఖరులు ఉమ్మడి భావనను పాతరేశాయి. తనకు రాజకీయంగా అనుకూలంగా లేని ప్రతీ సంస్థనూ, వ్యవస్థనూ ట్రంప్ అవమానించి, ప్రజల్లో వాటిపట్ల నమ్మకాన్ని తుంచేశారు. అమెరికాను ఉన్నతంగా నిలబెట్టే పేరిట సమాజాన్ని చీల్చేశారు. ఐదేళ్ళక్రితం ట్రంప్ ప్రోత్సాహం మేరకు ఆయన మనుషులే క్యాపిటల్ హిల్‌మీద అత్యంత హేయమైన దాడి జరిపి, అమెరికా పరువుతీశారు. ట్రంప్ రాకకు ముందు పాత్రికేయులనుంచి కమేడియన్ల వరకూ అన్ని రంగాలవారూ స్వేచ్ఛగా, నిర్భీతితో అమెరికా అధ్యక్షులపై, పాలనపై వెటకారాలూ విమర్శలూ చేసేవారు. కానీ, ట్రంప్ రాకతో పరిస్థితి మారిపోయింది. ఒక నియంత మాదిరిగా వ్యవహరిస్తూ రాజకీయాల్లోనూ సమాజంలోనూ చర్చకు, భిన్నాభిప్రాయానికి చోటులేని వాతావరణాన్ని సృష్టించారు. ఎదుటివారు చెప్పింది వినకపోగా, దుర్మార్గపు భాషలో అవమానించడం ఒక ఆనవాయితీగా మారిపోయింది. కాలిఫోర్నియా వాసి కోల్ టామోస్ అలెన్ జరిపిన ఈ దాడి అమెరికా సమాజం ఎటువంటి వాతావరణాన్ని అనుభవిస్తున్నదో తెలియచెబుతోంది. అతడి ఉద్దేశాలు, లక్ష్యాలు ఏవైనప్పటికీ, విభజనవాదం, విషపూరిత ప్రసంగాలు, తుపాకీ సంస్కృతి ఒక ప్రమాదకరమైన కలయిక.

# ఏపీలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులకు కళ్లెం



మొదటిపేజీ తరువాయి - వేయడమే లక్ష్యంగా, జీపీఎస్ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టంగా అమలు చేస్తున్నారు. ఇకపై ఏ ట్రావెల్స్ బస్సు అయినా గంటకు 80 కిలోమీటర్ల వేగాన్ని మించి ప్రయాణించడానికి వీల్లేకుండా నిబంధనలను కఠినతరం చేశారు.రాష్ట్రంలో ఆలిండియా టూరిస్ట్ పర్మిట్ (ఏఐటీపీ) కింద సుమారు 1800 బస్సులు రిజిస్టర్ కాగా, ఇప్పటివరకు 1,660 బస్సులకు జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను అనుసంధానం చేశారు. ఈ టెక్నాలజీ ద్వారా ఏ బస్సు ఎక్కడ, ఎంత వేగంతో ప్రయాణిస్తుందో అధికారులు తమ కంట్రోల్ రూమ్ నుంచే పర్యవేక్షిస్తున్నారు. ఏదైనా బస్సు 80 కిలోమీటర్ల వేగ పరిమితిని ఉల్లంఘించినట్లు జీపీఎస్ ద్వారా నిర్ధారణ అయితే, అధికారులు తక్షణమే ఆ బస్సును సీజ్ చేస్తున్నారు. అనంతరం ఆ బస్సును ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్‌కు (ఏటీఎస్) తరలించి, దాని స్పీడ్ లిమిట్ పరికరం పనితీరును క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. నిబంధనల ఉల్లంఘనలు తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నారు.ఈ పర్యవేక్షణ కేవలం ఏపీ సరిహద్దులకే పరిమితం కాలేదు. ఉదాహరణకు విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సు తెలంగాణలో ప్రయాణిస్తున్నప్పటికీ, దాని వేగాన్ని ఏపీ రవాణా శాఖ అధికారులు ట్రాక్ చేస్తారు. గతంలో మోటారు వాహన చట్టం ప్రకారం బస్సుల్లో స్పీడ్ లిమిట్ పరికరాలు ఉన్నప్పటికీ, చాలా ట్రావెల్స్ యాజమాన్యాలు వాటిని పనిచేయకుండా చేసి అతివేగంతో బస్సులను నడిపేవారు. ఈ సమస్యను అధిగమించడానికే ప్రభుత్వం జీపీఎస్ ట్రాకింగ్‌ను తప్పనిసరి చేసింది.రవాణా శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం బస్సుల కదలికలను గమనిస్తున్నారు. అధికారుల కఠిన వైఖరి, బస్సులను సీజ్ చేస్తుండటంతో ట్రావెల్స్ యాజమాన్యాలు నిబంధనలు పాటించడం మొదలుపెట్టాయి. దీంతో చాలా బస్సులు పరిమిత వేగంతోనే నడుస్తుండటంతో, రోడ్డు ప్రమాదాల నియంత్రణ సాధ్యమవుతుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# విశాఖ ఉక్కుకు మరో భారీ ఊరట



మొదటిపేజీ తరువాయి - ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కి, ప్రస్తుతం నిలకడగా కొనసాగుతున్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రెండో విడత ఆర్థిక ప్యాకేజీని ప్రకటించనుంది. గత ఏడాది అందించిన రూ. 11,440 కోట్ల సాయానికి అదనంగా, ఇప్పుడు మరో రూ. 8,097 కోట్ల ఆర్థిక సాయం అందించేందుకు కేంద్ర ఉక్కు శాఖ రంగం సిద్ధం చేసింది.కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఈ ప్యాకేజీకి సంబంధించిన ఫైల్‌ను ఇప్పటికే క్లియర్ చేశారు. ఇప్పటికే ఈ ప్రతిపాదనను ఆర్థిక శాఖ ఆమోదం కోసం పంపించారు. ఆర్థిక శాఖలోని వ్యయ విభాగం దీనికి పచ్చజెండా ఊపిన వెంటనే, ఈ అంశం తుది ఆమోదం కోసం కేంద్ర మంత్రివర్గం ముందుకు వెళ్లనుంది. తొలి దశలో అందించిన సాయం తరహాలోనే, ఈ రూ. 8,097 కోట్లను కూడా ఈక్విటీ రూపంలోనే సమకూర్చాలని కేంద్రం నిర్ణయించింది. దీనివల్ల ప్లాంట్‌పై రుణ భారం పడకుండా, మూలధనం పెరుగుతుంది.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిపిన సంప్రదింపులతో తొలి దశలో రూ. 11,440 కోట్ల ప్యాకేజీ అందింది. ఇందులో రూ. 10,300 కోట్లు ఈక్విటీగా, మిగిలిన రూ. 1,140 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ రుణాల రూపంలో అందాయి. ప్రస్తుతం విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు అందుబాటులోకి రావడంతో కార్యకలాపాలు ఊపందుకున్నాయి. ఉక్కు ఉత్పత్తి, అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. ఈ పురోగతి దీర్ఘకాలం పాటు కొనసాగాలంటే అదనపు నిధుల అవసరం ఉందని గుర్తించిన కేంద్రం, ఈ రెండో దశ ప్యాకేజీ ద్వారా ప్లాంట్‌ను పూర్తిస్థాయి లాభాల బాటలోకి తీసుకురావాలని భావిస్తోంది.

# ఈ ఒక్క ఏడాదే రూ.2 లక్షల కోట్ల కొత్త ఆస్తులు

మొదటిపేజీ తరువాయి - అదానీ గ్రూప్ తమ వ్యాపారాల్లో వేగవంతమైన వృద్ధిని కొనసాగిస్తూ ఈ ఒక్క సంవత్సరంలోనే కొత్తగా రూ.2 లక్షల కోట్ల విలువైన ఆస్తులను సమకూర్చుకోనున్నట్లు గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ సంచలన ప్రకటన చేశారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం గ్రూప్‌లోని 4 లక్షల మంది ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గడిచిన 35 ఏళ్లలో తాము సుమారు రూ.2 లక్షల కోట్ల ఆస్తులను నిర్మించామని, కానీ ఇప్పుడున్న తమ సామర్థ్యంతో ఈ ఒక్క ఏడాదిలోనే మరో రూ.2 లక్షల కోట్ల ఆస్తులను జోడించబోతున్నామని ఆయన ఉద్ఘాటించారు. ప్రధాని నరేంద్ర మోదీ నిర్దేశించిన 'వికసిత భారత్ 2047' లక్ష్య సాధనలో తమ వంతు పాత్ర పోషిస్తామని గౌతమ్ అదానీ స్పష్టం చేశారు. తాము చేపట్టే ప్రాజెక్టులు కేవలం పనులు పూర్తి చేయడం కాదని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడమేనని ఆయన అన్నారు. ముంద్రా పోర్టు, గంగా ఎక్స్‌ప్రెస్‌వే వంటి ప్రాజెక్టులను ఉదాహరణగా చూపుతూ, ఇవి దేశ నిర్మాణంలో కీలకమైనవని పేర్కొన్నారు.పలు కీలక ప్రాజెక్టుల ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఒకప్పుడు బీడుభూమిగా ఉండి, ఇప్పుడు దేశంలోనే అతిపెద్దదైన ముంద్రా పోర్టు, కేరళలోని విళింజం పోర్టులు దేశ వాణిజ్యాన్ని, అంతర్జాతీయ సముద్ర వాణిజ్య పటంలో భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. కచ్‌లోని ఖవ్డాలో నిర్మిస్తున్న ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఇంధనాన్ని అందిస్తుందన్నారు.అలాగే, నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం దేశానికే గర్వకారణంగా నిలుస్తుందని, ఇటీవల ప్రారంభమైన గంగా ఎక్స్‌ప్రెస్‌వే ఉత్తరప్రదేశ్‌లో 8 కోట్ల మంది ప్రజల జీవితాలను మార్చబోతోందని వివరించారు. మీరట్-ప్రయాగ్‌రాజ్ మధ్య ప్రయాణ సమయం 10-11 గంటల నుంచి 5-6 గంటలకు తగ్గుతుందని తెలిపారు. ముంబైలోని ధారవి మురికివాడల పునరాభివృద్ధి ప్రాజెక్టును కేవలం ఒక ప్రాజెక్టుగా కాకుండా, మానవ పరివర్తనలో ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత సవాలుతో కూడిన ప్రయత్నంగా ఆయన అభివర్ణించారు. దేశ నిర్మాణంలో భాగంగా తాము చేపడుతున్న ఈ ప్రాజెక్టులన్నీ తమ వంతు వినయపూర్వకమైన సేవ అని గౌతమ్ అదానీ పేర్కొన్నారు.

# అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాను పట్టుకున్న ఎన్‌సీబీ



మొదటిపేజీ తరువాయి - తుర్కియే. ఇస్తాంబుల్ నుంచి అతడిని ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తీసుకొచ్చారు. 'ఆపరేషన్ గ్లోబల్ హంట్' కింద అంతర్జాతీయ, భారత నిఘా సంస్థలతో సమన్వయంతో ఈ ఆపరేషన్ చేపట్టారు. భారత నిఘా ఏజెన్సీలు ఇచ్చిన సమాచారంతో తుర్కియే పోలీసులు శనివారం అతడిని అదుపులోకి తీసుకున్నాయి. గతంలోనే సలీం డోలాపై భారత్ రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసింది. ప్రస్తుతం సలీంను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అధికారులు విచారిస్తున్నారు. గతేడాది జూన్‌లో సలీమ్ డోలా కుమారుడు తాహెర్ యూఏఈలో పట్టుబడ్డాడు. తాహెర్‌ను కూడా యూఏఈ నుంచి భారత్‌కు తీసుకొచ్చి విచారించారు. ఈ క్రమంలోనే సలీమ్ డోలా ఆచూకీ లభించినట్లు సమాచారం. సలీం డోలాను విజయవంతంగా భారత్‌కు తీసుకురావడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో అధికారులను ప్రశంసించారు. డ్రగ్స్ మాఫియా కింగ్‌పిన్‌లకు ప్రపంచంలో ఏ మూలనా రక్షణ దొరకదని అమిత్ షా హెచ్చరించారు.కాగా, రెండు రోజుల క్రితమే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో భారీగా డ్రగ్స్‌ను పట్టుకున్నారు. 11.4 కిలోల క్రిస్టల్‌మెత్‌ను స్వాధీనం చేసుకున్నామని, దీని విలువ రూ.11.4 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. రైల్వేస్టేషన్‌లో డీఆర్‌ఐ అధికారులు తనిఖీలు చేపట్టగా, ట్రాలీ బ్యాగులతో అనుమానాస్పదంగా వస్తున్న ఇద్దరు మహిళలను గమనించారు. వారిని ఆపి తనిఖీలు చేపట్టగా బ్యాగుల్లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. దీంతో ఇద్దరిని అరెస్టు చేసి దర్యాప్తు చేపట్టారు. మరోవైపు శంషాబాద్ విమానాశ్రయంలో కూడా భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. ఎయిర్ ఆసియా విమానంలో బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడి వద్ద 6.15 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.2.15 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. 16 సీల్డ్ ప్యాకెట్లలో దీనిని తెస్తుండగా తనిఖీలు చేపట్టి అధికారులు పట్టుకున్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన మేడే గిఫ్ట్ ఇదే



మొదటిపేజీ తరువాయి – ఎన్నికలు పూర్తికాగానే పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి అలవాటుగా మారిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. 80 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా కమర్షియల్ సిలిండర్ గ్యాస్ ధరలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ మేడే కానుకగా హోటల్ కార్మికులకు ఇచ్చిన బహుమతి కమర్షియల్ గ్యాస్ ధరలు పెంచడమేనని ఎద్దేవా చేశారు. మోదీ పాలనలో రూపాయి పాతాళానికి పడిపోతుంటే, సిలిండర్ ధరలు ఆకాశాన్నంటు తున్నాయని మండిపడ్డారు.అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ జెండాను కేటీఆర్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కార్మికుల సంక్షేమం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. సిగాచీ పరిశ్రమలో కార్మికులు ప్రమాదంలో చనిపోతే వారికి ఇప్పటి వరకు పరిహారం అందలేదని అన్నారు. ఎన్నికలకు ముందు ఆయన దానవీర శూరకర్ణలా మాట్లాడారని, ఎన్నికలు అయ్యాక కుంభకర్ణుడిలా మారిపోయాడని వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేని పరిస్థితి ఉన్నప్పుడు జేమ్స్ బాండ్‌లా బాండు పేపర్లు ఎందుకు రాసిచ్చారని ప్రశ్నించారు.హామీల గురించి అడిగితే బూతులు తిడుతున్నారని ధ్వజమెత్తారు. తాను ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ ఎలా ఎంతోమంది ముఖ్యమంత్రులను చూశానని, కానీ రేవంత్ రెడ్డి లాంటి సీఎంను చూడలేదని అన్నారు. రేవంత్ రెడ్డి ఎలాగూ మరోసారి ముఖ్యమంత్రి కాబోరని, కానీ ఉన్నన్నాళ్ళైనా నాలుగు మంచి పనులు చేస్తే బాగుంటుందని హితవు పలికారు. కార్మికులు అంటే రేవంత్ రెడ్డికి లెక్కలేదని అన్నారు.తాను కొన్ని కొన్ని నెలల క్రితం పార్టీ కార్యాలయం వద్ద కారు అందుబాటులో లేకపోవడంతో మష్రత్ అలీ అనే వ్యక్తి ఆటోను ఎక్కానని తెలిపారు. ఆ సమయంలో ఆయనతో మాట్లాడానని, ఆయన చెప్పిన విషయాల విని ఆందోళన చెందానని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇదే మష్రత్ అలీ ఆటోను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎక్కారని, ఆ సమయంలో అతనికి రెండు ఆటోలు ఉండేవని చెప్పారు. రాహుల్ గాంధీ ఎక్కిన తర్వాత ఆయన తన ఆటోలను అమ్మేసుకుని కిరాయి ఆటో నడుపుకుంటున్నారని వ్యాఖ్యానించారు. కొందరి అడుగు అలా ఉంటుందని రాహుల్ గాంధీని ఉద్దేశించి అన్నారు.

# ఎన్నికల హామీ మేరకు విద్యుత్ ఛార్జీల తగ్గింపు

మొదటిపేజీ తరువాయి – ఆయన గుర్తుచేశారు. తమ ప్రజా ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా పనిచేస్తోందని, ప్రజలిచ్చే సహకారమే తమకు పెద్ద శక్తి అని అన్నారు.కూటమి ప్రభుత్వంలో భాగస్వాముల పనితీరును సీఎం అభినందించారు. పంచాయతీరాజ్‌లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మార్పులు తీసుకొచ్చారని, విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేష్ సంస్కరణలు అమలు చేసి పదో తరగతిలో విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించేలా చేశారని ప్రశంసించారు. ఇక నుంచి ప్రతి సమావేశంలోనూ ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల నుంచి నేరుగా సమాచారం తీసుకుంటానని కీలక ప్రకటన చేశారు. తాను టీమ్ లీడర్‌గా ఉన్నానని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా పనిచేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని హితవు పలికారు.అంతకుముందు, ముఖ్యమంత్రి చేతుల మీదుగా అత్యుత్తమ సేవలు అందించిన కార్మికులకు, ఉత్తమ యాజమాన్యాలకు శ్రమశక్తి పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

# బెంగాల్‌లో నేడు 15 చోట్ల రీపోలింగ్

మొదటిపేజీ తరువాయి – ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయ వర్గాలు సూచిస్తున్నాయి. ఫల్టాలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పేరు, గుర్తు పక్కన ఉన్న ఈవీఎం బటన్ పనిచేయడం లేదని వచ్చిన ఫిర్యాదులపై ఈసీఐ సమగ్ర విచారణకు ఆదేశించింది. ఈసీ నియమించిన ప్రత్యేక పరిశీలకుడు సుబ్రత్ గుప్తా స్వయంగా గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించి, విచారణ జరిపారు. సుదీర్ఘ విచారణ అనంతరం, ఆయన ఫల్టాలోని 30 బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలని సిఫార్సు చేసినట్లు సమాచారం.గతంలో ఫల్టా నియోజకవర్గం మొత్తం రీపోలింగ్ జరపాలని బీజేపీ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 29న పోలింగ్ జరగడానికి ముందు నుంచే ఇక్కడ తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ మద్దతుదారుల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పోలింగ్ రోజున కూడా అక్కడక్కడా హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి.

# అంతిమంగా సామాన్యుడిపై భారం

మొదటిపేజీ తరువాయి – స్పందించి ధరల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు ఈరోజు భారీగా పెరిగిన విషయం తెలిసిందే.

# టీఆర్ఎస్ గూటికి మాజీ మంత్రి బోడ జనార్దన్



మొదటిపేజీ తరువాయి – జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరపున వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై రికార్డు సృష్టించారు. ఎన్టీఆర్ మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది.

# నేడు అమరావతిలో మొబైల్ ఫోన్లకు ఈ సందేశం వస్తే కంగారు పడకండి!

**ఏపీ రాజధాని ప్రాంతాల్లో శనివారం ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టమ్ టెస్టింగ్**

**ఉదయం 11:15 నుంచి 12:15 గంటల మధ్య మొబైల్స్‌కు పరీక్షా సందేశాలు**

**జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో ఈ ట్రయల్ రన్**

**ఇది కేవలం పరీక్షేనని, ప్రజలు ఆందోళన చెందవద్దని అధికారుల సూచన**

**విపత్తుల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడమే ఈ వ్యవస్థ లక్ష్యం**



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతంలోని మొబైల్ వినియోగదారులకు రేపు (మే 2 శనివారం) ఒక ప్రత్యేక హెచ్చరిక సందేశం రానుంది. పెద్ద బీప్ సౌండ్‌తో కూడిన ఈ సందేశం చూసి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇది కేవలం ప్రయోగాత్మకంగా పరీక్షించడంలో భాగమేనని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా అత్యవసర హెచ్చరికల వ్యవస్థను బలోపేతం చేసేందుకు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్డీఎంఏ) ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వెల్లడించింది.వివరాల్లోకి వెళితే, శనివారం ఉదయం 11:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:15 గంటల మధ్యలో ఏపీ రాజధాని ప్రాంతాల్లోని అన్ని మొబైల్ ఫోన్లకు సెల్ బ్రాడ్‌కాస్ట్ టెక్నాలజీ ద్వారా ఒక టెస్ట్ మెసేజ్ పంపనున్నారు. విపత్తుల సమయంలో ప్రజలను తక్షణమే అప్రమత్తం చేసేందుకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ వ్యవస్థను అభివృద్ధి చేశారు. "అప్రమత్తమైన పౌరులు, సురక్షితమైన దేశం" అనే నినాదంతో ఈ వ్యవస్థ పని చేస్తుంది."ఇది భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ విభాగం ద్వారా పంపబడిన నమూనా పరీక్ష సందేశం. దయచేసి ఈ సందేశాన్ని విస్మరించండి. మీ వైపు నుంచి ఎటువంటి చర్య అవసరం లేదు" అనే సమాచారంతో ఈ ఫ్లాష్ మెసేజ్ మొబైల్ స్క్రీన్‌పై కనిపిస్తుంది. ఈ పరీక్ష ద్వారా నెట్‌వర్క్ సామర్థ్యాన్ని, హెచ్చరికలు చేరే వేగాన్ని అధికారులు అంచనా వేస్తారు. భవిష్యత్తులో తుపానులు, భూకంపాలు, వరదలు వంటి ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు తక్షణ సమాచారం అందించేందుకు ఈ వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడనుంది.

సూర్య ఉదయం
ప్రతి పదం... ప్రజా శ్రేయస్కరం
తెలుగు దిన పత్రిక
శనివారం 02 - 05 - 2026

# కోసిగిలో కార్మిక దినోత్సవం వేడుకలు

## సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు






**మార్చ్ 1(సూర్య ఉదయం ప్రతినిధి మంత్రాలయం) :**మండల కేంద్రమైన కోసిగిలో శుక్రవారం 140వ కార్మిక దినోత్సవం సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ముందుగా ఆర్టీసీ బస్టాండ్ నందు సిఐటియు జెండాను సిఐటియు కోసిగి మండల కార్యదర్శి రాముడు ఆవిష్కరించారు అనంతరం అక్కడి నుండి ఆల్వి సర్కిల్ వరకు ర్యాలీగా బయలుదేరి అక్కడ ఏర్పాటుచేసిన జెండాను రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఎగరవేశారు ఈ సందర్భంగా రైతు సంఘం కోసిగి మండల కార్యదర్శి వీరేష్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కార్మికుల ప్రాణ త్యాగంతో సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తూ వాటి స్థానంలో లేబర్ కోడ్లు తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తున్నారని ఆయన విమర్శించారు ఈ ప్రభుత్వాలకు కార్మికుల ప్రయోజనాల కన్నా పెట్టుబడిదారుల ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కార్మికుల ప్రయోజనాలకు నష్టం కలిగించే లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని స్కీం వర్కర్లకు కనీస వేతనం 26000 ఇవ్వాలని వారిని నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్వాడి ఆశా కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని అదేవిధంగా ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలని అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు ఏప్సీ భారాన్ని లుసమ్మ వరలక్ష్మి పద్మ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటమ్మ సుజాతమ్మ రైతు సంఘం నాయకులు పూజారి శ్రీనివాసులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కడిదొడ్డి నాగేంద్ర కెవిపిఎస్ నాయకులు రామకోటి హనుమంతు వందలాదిమంది పాల్గొనడం జరిగింది

# అనుమతులు లేకుండా విత్తనాల విక్రయం రూ. 27 లక్షల విలువైన నిల్వలు సీజ్

## ఎమ్మిగనూరులో వ్యవసాయ అధికారుల ఆకస్మిక తనిఖీలు.. డీలర్లపై ఆగ్రహం







**సూర్య ఉదయం ప్రతినిధి :**-ఎమ్మిగనూరు, మే 01:ఎమ్మిగనూరు పట్టణంలోని పలు విత్తన దుకాణాల్లో శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా, ఎటువంటి అనుమతులు లేకుండా విత్తనాలు మరియు బయో మందులను విక్రయిస్తున్నట్లు గుర్తించి భారీ మొత్తంలో స్టాక్‌ను విక్రయించకుండా నిలుపుదల చేశారు.అగ్రికల్చర్ కమిషనరేట్ నుండి వచ్చిన ప్రత్యేక స్క్వాడ్ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రవీణ్, వ్యవసాయ అధికారి మోహన్ లతో కలిసి స్థానిక అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎమ్మిగనూరు మండలం ఇాణాా ఖాద్రి, మండల వ్యవసాయ అధికారి శివశంకర్ పాల్గొన్నారు.సాయిరాం సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్: ఈ దుకాణంలో ఎటువంటి సోర్స్ లేకుండా రైతులకు విక్రయిస్తున్న 2482 పత్తి విత్తన ప్యాకెట్లను అధికారులు గుర్తించారు. వీటి విలువ సుమారు రూ. 25,35,142/- గా ఉంది. అలాగే, సరైన సర్టిఫికేట్లు లేకుండా విక్రయిస్తున్న రూ. 1,91,000/- విలువైన బయో స్టిములెంట్ మందులను కూడా సీజ్ చేశారు. పట్టణంలోని శ్రీ మైత్రి ఆగ్రో ఏజెన్సీస్ మరియు చంద్ర ట్రేడర్స్ నందు కూడా అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శివశంకర్ మాట్లాడుతూ విత్తన డీలర్లు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని హెచ్చరించారుప్రతి డీలర్ వద్ద విధిగా ఫారం - సి సర్టిఫికేట్ ఉండాలి. విక్రయించే అన్ని రకాల విత్తనాలు తప్పనిసరిగా లైసెన్సులో చేర్చబడి ఉండాలి. నిల్వ ఉంచే గోడౌన్ వివరాలు కూడా లైసెన్సులో ఉండాలి.నిబంధనలు అతిక్రమించి, అనధికారికంగా విత్తనాలు విక్రయించే వారిపై 420 (చీటింగ్) కేసులు నమోదు చేస్తాం. రైతులను మోసం చేసే విత్తన వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఎమ్. శివ శంకర్, మండల వ్యవసాయ అధికారి, ఎమ్మిగనూరు.

# ముగితిపేటలో దశాబ్దన్నర తాగునీటి కష్టాలకు విముక్తి: రూ.15 లక్షలతో పైపులైన్ పనుల ప్రారంభం



**సూర్య ఉదయం ప్రతినిధి :**-ఎమ్మిగనూరు పట్టణంలోని ముగితిపేట మూడవ వార్డు ప్రజలను గత పదిహేను ఏళ్లుగా పీడిస్తున్న మంచినీటి సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించింది. దాదాపు రూ.15 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న నాలుగు అంగుళాల తాగునీటి గొట్టపు మార్గం (పైపులైన్) నిర్మాణ పనులకు ఈరోజు శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు.రాష్ట్ర కూటమి ప్రభుత్వ సహకారంతో, ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బి. విజయ నాగేశ్వర్ రెడ్డి ప్రత్యేక ఆసక్తి చూపి ఈ నిధులను మంజూరు చేయించారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను పురపాలక సంఘం ఉన్నతాధికారుల సమన్వయంతో ఎమ్మెల్యే పరిష్కరించడం పట్ల స్థానిక వాసులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.ఈ భూమి పూజ కార్యక్రమం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.బి. మహేష్ మరియు మాజీ పురపాలక సభ్యురాలు (కౌన్సిలర్) శ్రీమతి స్వాతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు బి.వినయ్, కనికే కృష్ణ, గూడూరు భాష, మాదుగుండు రఘు, విభాగపు ఇంచార్జ్ బండా నరసప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి ధామ నరసింహులు, పనుల ఒప్పందదారుడు (కాంట్రాక్టర్) వీరేష్ తదితరులు పాల్గొన్నారు.


# విద్యుత్ తీగలు తగిలి గడ్డిలోడు తో పాటు బడా దోస్తు బులోరా వాహనం దగ్ధం..15 లక్షలు ఆస్తి నష్టం





**కోసిగి.మే1 (సూర్య ఉదయం ప్రతినిధి మంత్రాలయం) :** కోసిగి మండలం పరిధిలోని చిర్తన కల్లు గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి గడ్డి లోడుతో ఉన్న కొత్త బడా దోస్తు బులోరా వాహనం పూర్తిగా దగ్ధం మై 15 లక్షల మేర ఆస్తి నష్టం సంభవించింది. చిర్తన కల్లు గ్రామానికి చెందిన ప్రభాకర్ అనే వ్యక్తి కొత్త బడా దోస్తు బులోరా వాహనం ఇటీవలే కొనుగోలు చేశాడు.అయితే పశువుల కు మేత అవసరమై మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో గడ్డిని కొనుగోలు చేసి కొత్త బడా దోస్తు బులోరా వాహనంలో గ్రామానికి తీసుకు వస్తుండగా గ్రామ శివార్లలో ప్రమాదం జరిగింది.ఒక్కసారిగా మంటలు వ్యాపించడం తో భయభ్రాంతులకు గురైన గ్రామస్తులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపో వడంతో ఆదోని ఫైర్ ఇంజన్ వారికి సమాచారం ఇచ్చారు.అప్పటికే పూర్తిగా గడ్డితోపాటు, బడా దోస్తు బులోరా వాహనం కాలిపోయిన ట్లు గ్రామస్తులు తెలిపారు.బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి నేరుగా వినతులను స్వీకరించి పరిష్కరించిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**సూర్య ఉదయం ప్రతినిధి కర్నూలు :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు ఈరోజు కోడుమూరు నియోజక వర్గం శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి తన నివాసం నందు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో నియోజకవర్గం నలుమూలల నుంచి విచ్చేసిన వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై ఎమ్మెల్యే ప్రత్యక్షంగా అర్జీలు స్వీకరించారుఅర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్‌లోనే మాట్లాడి కొన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం అందించారు.మరికొన్ని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# "విద్యార్థులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు.. ఫలితాలకు భయపడొద్దు: విద్యార్థులకు బాలానగర్ సీఐ మనోధైర్యం"



**సూర్య ఉదయం ప్రతినిధి కూకట్ పల్లి :**తెలంగాణ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్కంఠగా ఎదురుచూసిన పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. అయితే, ఈ ఫలితాల వేళ విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళనను దూరం చేసేందుకు, వారిలో ఆత్మవిశ్వాసం నింపేందుకు బాలానగర్ సీఐ నర్సింహారాజు వినూత్నంగా స్పందించారు.బాలానగర్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఫెయిలైన విద్యార్థులతో సీఐ ముఖాముఖి మాట్లాడారు.పరీక్ష కేవలం ఒక ప్రక్రియ మాత్రమే.. "పరీక్షా ఫలితం మీ సామర్థ్యాన్ని ఆ క్షణానికి మాత్రమే అంచనా వేస్తుంది. అది మీ వ్యక్తిత్వాన్నో, భవిష్యత్తునో నిర్ణయించలేదు" అని ఆయన విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు."కెరటం నాకు ఆదర్శం.. అది లేచి పడుతున్నందుకు కాదు, పడినా తిరిగి లేస్తున్నందుకు" అంటూ విద్యార్థుల్లో పోరాట పటిమను రగిల్చారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల బాధ్యతను గుర్తు చేస్తూ సీఐ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.. "పిల్లల మార్కులను మీ పరువు ప్రతిష్టలతో ముడిపెట్టకండి. పక్కింటి వారితో, బంధువుల పిల్లలతో పోల్చి వారిపై ఒత్తిడి పెంచవద్దు. పిల్లల ప్రతిభను గుర్తించి, వారికి అండగా నిలవాల్సిన సమయం ఇదని అన్నారు. """ఓటమి అనేది జీవితం ముగింపు కాదు, అది మరో విజయానికి తొలి పాఠం" అని సీఐ పిలుపునిచ్చారు. చదువులో వెనుకబడిన వారు సైతం ఇతర రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించిన సందర్భాలను ఉదాహరణగా చూపిస్తూ, విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించారు.

# జగద్గిరిగుట్ట కాకతీయ హైస్కూల్లో

## పదవ తరగతి 2026 పరీక్ష ఫలితాల్లో ప్రభంజనం

## 583 మార్కులు సాధించి ప్రతిభ ను చాటిన విద్యార్థిని దొగిపర్తి దేదీప్య




**సూర్య ఉదయం ప్రతినిధి కూకట్ పల్లి :** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఎప్పుడూ ముందుండి తనకంటూ ఒక ప్రత్యేక సత్తా చాటిన జగద్గిరిగుట్ట కాకతీయ టెక్నో స్కూల్లో ఈ సారి చరిత్రలో మొదటిసారి గా 583 మార్కులు సాధించి తన ప్రతిభను చాటిన విద్యార్థిని దొగిపర్తి దేదీప్య. ఈ సందర్భంగా ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ప్రథమ స్థానంలో నిలిచి 583 మార్కులు సాధించిన డోగిపర్తి దేదీప్య ను వారి తల్లిదండ్రులు డోగిపర్తి శ్రీనివాస్ నాగమణి లను, ద్వితీయ స్థానంలో నిలిచి 561 మార్కులు సాధించిన పద్దాని వెన్నెల వారి తల్లిదండ్రులు పద్దాని జనార్ధన్ నిర్మలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ మాట్లాడుతూ నిరంతరం అధ్యాపకుల కటోర శ్రమ విద్యార్థుల కృషి పట్టుదల తల్లిదండ్రుల ప్రోత్సాహం అందరి సమిష్టి కృషి వల్ల ఈ ఫలితాలు వచ్చాయని అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వీరితోపాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు పూర్తిస్థాయి ఉత్తీర్ణత శాతం సాధించినందుకు అధ్యాపకులకు విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానంలో నిలుస్తారని భవిష్యత్తులో సాధించే ఘనవిజయాలు వారిని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబడతాయని అటువంటి భవిష్యత్తు వారికి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ పి తిరుపతి రావు,ఎ రామేశ్వర్ రావు, పి.సురేష్, ఎస్ శ్రీధర్, రవీంద్ర బాబు, ప్రిన్సిపాల్ కె.ఎస్. ఎన్.మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ టి.పరమేశ్వరి, పి.కవిత ఎం.దుర్గా భవాని, మేరీ,విజయలక్ష్మి, ఆనంద్ మదిలెట్టి, సింధూర్ ప్రబంధన్ తదితరులు పాల్గొన్నారు.

# (పారిశుద్ధ్య కార్మికులతోనే పట్టణాలు పరిశుభ్రం) బండి రమేష్





**సూర్య ఉదయం ప్రతినిధి కూకట్ పల్లి :**పారిశుద్ధ్య కార్మికులతోనే పట్టణాలు పరిశుభ్రంగా ఉంటున్నాయని, వారే లేకపోతే పట్టణవాసుల పరిస్థితి దయనీయమని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. శుక్రవారం కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని అల్లాపూర్ డివిజన్ 255 శివాజీ నగర్ లో యువ కాంగ్రెస్ నాయకుడు ఏ లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికుల జెండాను ఆవిష్కరించారు. అనంతరం 100 మంది కార్మికులకు వస్త్రాలను పంపిణీ చేసి వారితో సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా అమౌంట్ ఆసు ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. దాదాపు 500 మంది స్థానికులు వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులను పొందారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో పేదల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. తమ నాయకులు సైతం నిత్యం పేదలకు అందుబాటులో ఉంటూ వారికి కావలసిన అవసరాలను తీరుస్తున్నారని అన్నారు. మే డే రోజున లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో కార్మికుల కోసం ఇంత చక్కటి కార్యక్రమం చేయడం అభినందనీయడం అన్నారు.విజయ్ గౌడ్ ,రఘు , దినేష్ పుష్ప రెడ్డి.నర్సింహా యాదవ్ రేష్మ , బర్కతలికంకయ్య , వేణు , సుంకన్న ,రవి , సంగమేష్ ,బాలు , అహ్మద్ ,కరీం ,బర్కట్ అలీ , షఫీద్దీన్ , ఇమ్రాన్ , తదితరులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు...

# చుండూరు లో ....ప్రపంచకార్మిక దినోత్సవం




**సూర్య ఉదయం :రేపల్లె** మేడే సందర్భంగా చుండూరులో తాసిల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు జెండా ను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణ మోహన్ ఆవిష్కరణ చేయడం జరిగినది ఈ సందర్భంగా టి కృష్ణమోహన్ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికులు, రైతులు, కూలీల సమస్యలపై ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు,, ఎనిమిది గంటల పని కోసం ప్రాణ త్యాగాలతో జరిగిన పోరాటం ఫలితంగా మేడేను కార్మికులు సాధించుకొన్నారు,నేడు కేంద్ర ప్రభుత్వం 8.00 గంటలు పని విధానాని లేబర్ కోడ్స్ లో భాగంగ 12.00గంటలు పని చేయిస్తున్నారని చెప్పారు,లేబర్ కోడ్స్ రద్దుచేయాలని మేడే స్ఫూర్తితో కార్మికవర్గం ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు, కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్పులు చేసి 4 లేబర్ కోడ్స్ అమలుచేయటం వల్ల కార్మికులు బానిసలు అవుతున్నారు,సమ్మె హక్కు కూడా కోల్పోవాల్సిన పరిస్థితికి నెట్టబడ్డారు,ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శ్రీమన్నారాయణ, వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు చిన్ని ,తదితరులు పాల్గొన్నారు.

# యడవూరు గ్రామంలో పింఛన్ల కార్యక్రమం



**సూర్య ఉదయం :** గుంటూరు వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు, మాజీ మంత్రి శ్రీ నక్కా ఆనంద బాబు గారు అమృతలూరు మండలం యడవూరు గ్రామంలోని రాజ కాలనీ మరియు దీజ కాలనీలలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు తన చేతుల మీదుగా పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని వృద్ధులు, వికలాంగులు, వితంతువులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులతో ఎమ్మెల్యే గారు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హుల గడపదాకా చేరుతున్నాయని తెలిపారు.ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక భద్రత మరియు నమ్మకం కలుగుతోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అమృతలూరు మండలం కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు, బూత్ ఇంచార్జీలు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేవేందర్ నగర్ ఫేజ్-2లో ఘనంగా మే డే వేడుకలు

## కార్మిక హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి : సల్ల నరసింహ యాదవ్



**మేడిపల్లి, మే 1 ( సూర్య ఉదయం ):**అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా దేవేందర్ నగర్ కాలనీ ఫేజ్-2లో మేడిపల్లి మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ సభ్యుడు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సల్ల నరసింహ యాదవ్ జెండా ఆవిష్కరించి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి కార్మికుడికి లేబర్ కార్డులు మంజూరు చేయడంతో పాటు, ప్రమాదవశాత్తు మరణించిన కార్మిక కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందించాలని కోరారు. కార్మికులకు అందించే బీమా సేవలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించకుండా ప్రభుత్వం నేరుగా అమలు చేయాలని సూచించారు. మహిళా కార్మికులకు డెలివరీ సమయంలో అందించే ఆర్థిక సహాయాన్ని రూ.30 వేల నుంచి రూ.1 లక్షకు పెంచాలని, సహజ మరణం సంభవించినప్పుడు ఇచ్చే సాయాన్ని కూడా పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పని కోసం అడ్డాల వద్ద వేచి ఉండే కార్మికులకు తాగునీరు, టాయిలెట్లు, లాట్రిన్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. కార్మికులకు 60 ఏళ్లకు కాకుండా 50 ఏళ్లకే పెన్షన్ అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో దేవేందర్ నగర్ ఫేజ్ కాలనీ అధ్యక్షుడు చిన్నం గణేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే కార్మిక సంఘం ముఖ్య సలహాదారుడు మంచినీళ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బైరి మధు, గౌరవ అధ్యక్షుడు బైరిగొండ మల్లేష్, బైరిగొండ భూపాల్, తొడేటి సత్తయ్య, నన్నబోతు ప్రశాంత్, కొలుపుల చంద్రయ్య, పాము భాస్కర్, మీనయ్య, సారంగ సతీష్, మంగ హరీష్, వాసూరి అశోక్, కర్ణాకర్, బీరప్ప, శ్రీశైలం, మాచర్ల రాజు, కొలుపుల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోసిగి స్మశాన వాటికలో ఏర్పాటుచేసిన బోరును,నీటి ట్యాంకును పెద్ద పెద్ద బండ రాళ్లతో ధ్వంసం చేసిన దుండగులు





**కోసిగి.మే1 (సూర్య ఉదయం ప్రతినిధి మంత్రాలయం) :** మండల కేంద్రమైన కోసిగిలోని సిద్ధప్పపాళ్యం కు చెందిన స్మశానవాటికలో కోసిగి దొరల వంశస్తుడు పి.ఎస్, సుందర్ రాజ్ దొర వేయించిన బోరును గుర్తు తెలియని దుండగులు గురువారం నాడు అర్ధరాత్రి ధ్వంసం చేశారు.గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు స్మశానం లో మట్టికి వెళ్లిన వారికి కాళ్ళు, చేతులు కడుక్కోకోవడానికి చాలా ఏళ్లుగా నీటి వసతి లేకపోవడంతో గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు గత కొన్ని నెలల క్రితం బోరు వేయించి మోటర్ బిగించి గుమ్మిగి ఏర్పాటు చేసి నీటి వసతి కల్పించారు.దీనిని జీర్ణించుకోలేని కొంత మంది నీటి సౌకర్యం కల్పించిన రోజు నుండి ప్రతిరోజు ఏదో ఒక రూపంలో ట్యాంకుకున్న కుళాయిలు ధ్వంశం చేయడం, లేదా బోరు బావికి ఉన్న విద్యుత్ తీగలను కట్ చేయడం, లాంటివి చేసేవారు అయితే ఇప్పుడు ఈ నీటి ట్యాంకుకు ఉన్న సిమెంట్ బెడ్ ను పెద్దపెద్ద రాళ్లతో పగలగొట్టే ప్రయత్నం చేశారు. మరియు బోరుకున్న పైపులను రాళ్లతో కొట్టి ధ్వంసం చేశారని పి.ఎస్, సుందర్ రాజ్ దొర తెలిపారు. పోలీసులు స్మశానం లో బోరు ను ధ్వంసం చేసిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సూర్య ఉదయం
ప్రతి పదం... ప్రజా శ్రేయస్కరం
తెలుగు దిన పత్రిక
శనివారం 02 - 05 - 2026

# హైదరాబాద్‌లో వైరల్ అవుతున్న హార్ట్ షేప్ గ్లాస్ బ్రిడ్జ్!



పర్యాటక ప్రేమికులకు ఒక అదిరిపోయే శుభవార్త! మన తెలంగాణలో ఒక సరికొత్త టూరిస్ట్ అట్రాక్షన్ సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు మనం చైనాలోనో లేక కేరళ, సిక్కిం వంటి రాష్ట్రాల్లోనో ఇలాంటి గ్లాస్ బ్రిడ్జిలను చూశాం. కానీ, ఇప్పుడు మన హైదరాబాద్ (౧ఎ౧వతీఖఎఖ౧) కు అతి సమీపంలోనే ఇలాంటి ఒక అద్భుతమైన గ్లాస్ బ్రిడ్జ్ రూపుదిద్దుకుంటోంది. అది కూడా ఒక వెరైటీ 'హార్ట్ షేప్' (గుండె ఆకారం) డిజైన్‌తో రాబోతుండటం విశేషం. ఈ అద్భుతమైన గ్లాస్ బ్రిడ్జ్ సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో గల ఎల్కమ్మ చెరువు వద్ద నిర్మితమవుతోంది. హైదరాబాద్ నుండి ఇది సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అంటే శని, ఆదివారాల్లో సరదాగా ఫ్యామిలీతో కలిసి వెళ్లి రావడానికి ఇది ఒక పర్ఫెక్ట్ వీకెండ్ డెస్టినేషన్ కాబోతోంది. ఈ బ్రిడ్జ్ ప్రత్యేకత ఏంటంటే.. ఇది ఒక సరస్సుపై నిర్మిస్తున్నారు. దీనికి అమర్చిన ట్రాన్స్‌పరెంట్ గ్లాస్ ప్యానెల్స్ వల్ల, మీరు ఆ బ్రిడ్జ్ మీద నడుస్తుంటే మీ కాళ్ళ కింద మెరుస్తున్న సరస్సు నీళ్లు క్లియర్ గా కనిపిస్తాయి. ఇది చూడ్డానికి ఎంత థ్రిల్లింగ్‌గా ఉంటుందో, కాస్త భయంగా కూడా అనిపిస్తుంది. కానీ ఆధునిక ఇంజనీరింగ్ టెక్నాలజీతో దీనిని చాలా సురక్షితంగా నిర్మిస్తున్నారు. ఈ వంతెనను హార్ట్ షేప్‌లో డిజైన్ చేయడం వెనుక ఒక పెద్ద కారణమే ఉంది. ఇది కేవలం ఒక ఇంజనీరింగ్ అద్భుతం మాత్రమే కాదు, చూడగానే ఆకట్టుకునేలా ఉండాలని ప్లాన్ చేశారు. ముఖ్యంగా యువతకు, జంటలకు ఇది ఒక క్రేజీ సెల్ఫీ పాయింట్‌లా మారుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ మధ్య కాలంలో దీనికి సంబంధించిన డ్రోన్ వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ విజువల్స్ చూస్తుంటేనే అక్కడికి ఎప్పుడు వెళ్దామా అనే క్యూరియాసిటీ పెరుగుతోంది. ఒకప్పుడు కేవలం వ్యవసాయానికి కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న సిద్దిపేట, ఇప్పుడు పర్యాటక రంగంలో దూసుకుపోతోంది. రోడ్డు , రైలు మార్గాలు మెరుగుపడటంతో సిటీ నుండి ఇక్కడికి చేరుకోవడం చాలా సులువుగా మారింది. ఈ గ్లాస్ బ్రిడ్జ్ అందుబాటులోకి వస్తే, స్థానిక ప్రజలకు ఉపాధి పెరగడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా పర్యాటకులు ఇక్కడికి క్యూ కట్టడం ఖాయం. ప్రస్తుతానికి ఈ వంతెన పనులు తుది దశలో ఉన్నాయి. ఇది ఇంకా అధికారికంగా ప్రారంభం కాలేదు. కాబట్టి మీరు ఈ కొత్త అనుభూతిని పొందాలనుకుంటే మరికొన్ని రోజులు ఓపిక పట్టాల్సిందే. ప్రారంభోత్సవం గురించి అప్‌డేట్ రాగానే ప్లాన్ చేసుకోండి. రద్దీ పెరగకముందే వెళ్తే ప్రశాంతంగా ఈ హార్ట్ షేప్ గ్లాస్ బ్రిడ్జ్ అందాలను ఆస్వాదించవచ్చు.

# దేశంలో కొత్త శకం.. ఇక టోల్ ప్లాజాలో ఆగక్కర్లేదు!

**దేశంలో తొలి బారియర్-ఫ్రీ టోల్ ప్లాజా ప్రారంభం**

**సూరత్ సమీపంలో ఆగకుండానే టోల్ చెల్లించే విధానం**

**ఫాస్ట్‌ట్యాగ్, నంబర్ ప్లేట్ రీడింగ్ ద్వారా ఆటోమేటిక్‌గా వసూలు**

**2026 చివరి నాటికి దేశవ్యాప్తంగా అమలుకు కేంద్రం ప్రణాళిక**

**ట్రాఫిక్ రద్దీకి చెక్, భారీగా ఇంధనం ఆదా అయ్యే అవకాశం**



దేశంలో టోల్ వసూళ్ల విధానంలో ఒక విప్లవాత్మక మార్పునకు శ్రీకారం చుట్టారు. వాహనాలు టోల్ ప్లాజాల వద్ద ఆగకుండానే ప్రయాణించేందుకు వీలు కల్పించే భారతదేశపు మొట్టమొదటి బారియర్-ఫ్రీ టోల్ ప్లాజా కార్యకలాపాలు ప్రారంభించింది. ముంబై-ఢిల్లీ జాతీయ రహదారిపై సూరత్ సమీపంలోని చోర్యాసి టోల్ ప్లాజా వద్ద ఈ అధునాతన వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. ఫిబ్రవరి 2 నుంచి దాదాపు రెండు నెలల పాటు విజయవంతంగా పరీక్షించిన తర్వాత దీనిని పూర్తిస్థాయిలో ప్రారంభించారు. ఈ కొత్త విధానంలో టోల్ ప్లాజాల వద్ద భౌతికంగా అడ్డంకులు (బారియర్లు) ఉండవు. మల్టీ-లేన్ ఫ్రీ ఫ్లో టెక్నాలజీ ఆధారంగా ఈ వ్యవస్థ పనిచేస్తుంది. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ దీనిని అమలు చేస్తోంది. వాహనాలు టోల్ ప్లాజా వద్దకు రాగానే, పైన ఏర్పాటు చేసిన గ్యాంట్రీలపై ఉన్న హై-రిజల్యూషన్ కెమెరాలు ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ టెక్నాలజీతో వాహనం నంబర్ ప్లేట్‌ను స్కాన్ చేస్తాయి. అదే సమయంలో, సెన్సార్లు ఫాస్ట్‌ట్యాగ్ వివరాలను గ్రహించి, లింక్ అయిన బ్యాంకు ఖాతా నుంచి టోల్ రుసుమును ఆటోమేటిక్‌గా మినహాయిస్తాయి. ఈ ప్రక్రియ మొత్తం వాహనం ఆగకుండానే జరిగిపోతుంది. "ఈ బారియర్-లెస్ టోలింగ్‌తో వాహనాన్ని ఎక్కడా ఆపాల్సిన అవసరం లేదు. వాహనం గ్యాంట్రీ కింద నుంచి వెళ్లగానే టోల్ రుసుము ఆటోమేటిక్‌గా కట్ అవుతుంది" అని ఎన్‌హెచ్ఏఐ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎ.ఆర్. చిత్రాన్సి వివరించారు. ఈ వ్యవస్థ ద్వారా వాహనాలు గంటకు 80 కిలోమీటర్ల వేగంతో కూడా టోల్ ప్లాజాను దాటి వెళ్లవచ్చు. దీనివల్ల టోల్ గేట్ల వద్ద ట్రాఫిక్ రద్దీ, పొడవైన క్యూలు తగ్గుతాయి. ఒకవేళ వాహనానికి ఫాస్ట్‌ట్యాగ్ లేకపోయినా లేదా పనిచేయకపోయినా, నంబర్ ప్లేట్ ఆధారంగా వాహనాన్ని గుర్తించి, రిజిస్టర్డ్ యజమానికి టోల్ చెల్లించమని ఎలక్ట్రానిక్ నోటీసు పంపిస్తారు. కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించిన ప్రకారం, 2026 చివరి నాటికి దేశవ్యాప్తంగా 1,050కి పైగా టోల్ ప్లాజాలను ఏఐ ఆధారిత బారియర్-ఫ్రీ వ్యవస్థలుగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విధానం వల్ల ఏటా రూ.1,500 కోట్ల ఇంధనం ఆదా అవ్వడంతో పాటు, మెరుగైన వసూళ్ల ద్వారా ప్రభుత్వానికి అదనంగా రూ.6,000 కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# విద్యాశాఖలో లోకేశ్ మార్క్.. ఫొటోల్లేకుండానే విద్యార్థుల ఫలితాల ప్రకటన

**ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఫలితాలతో వినూత్న ప్రచారానికి శ్రీకారం**

**సీఎం, మంత్రి ఫొటోలు లేకుండా విద్యార్థుల ఫొటోలతోనే పేపర్ ప్రకటనలు**

**రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దడమే లక్ష్యమన్న లోకేశ్**

**ప్రభుత్వ పథకాలకు డొక్కా సీతమ్మ, సర్వేపల్లి వంటి మహనీయుల పేర్లు**

**స్కూల్ వస్తువులపై నేతల ఫొటోలు, పార్టీ రంగులు ఉండవన్న మంత్రి**




ఏపీ విద్యావ్యవస్థలో నూతన శకానికి నాంది పలుకుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాలల ప్రతిభను చాటిచెబుతూ, రాజకీయాలకు అతీతంగా విద్యారంగాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో ఆయన కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల వివరాలతో ప్రముఖ దినపత్రికల్లో పూర్తి పేజీ ప్రకటనలు ఇవ్వడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సాధారణంగా ప్రభుత్వ ప్రకటనలంటే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల ఫొటోలు, ప్రభుత్వ నినాదాలతో నిండి ఉంటాయి. కానీ, ఈ ప్రకటనలు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. వీటిలో ఎక్కడా సీఎం చంద్రబాబు నాయుడు గానీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఫొటోలు గానీ కనిపించవు. కేవలం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల ఫొటోలు, వారు చదివిన ప్రభుత్వ పాఠశాలల వివరాలను మాత్రమే ప్రముఖంగా ప్రచురించారు. "ప్రభుత్వ విద్యాలయాలు సగర్వంగా నిలబడి" అనే ఆత్మవిశ్వాసం మినహా ఎలాంటి రాజకీయ ప్రచార ఆర్భాటాలకు తావివ్వలేదు. ఈ విధానం ద్వారా విద్యార్థుల ప్రతిభకే అసలైన గుర్తింపు ఇస్తున్నామనే స్పష్టమైన సందేశాన్ని ప్రభుత్వం పంపింది. విద్యా రంగాన్ని రాజకీయ రంగులకు దూరంగా ఉంచాలనేది తన ప్రధాన లక్ష్యమని మంత్రి లోకేశ్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే స్పష్టం చేస్తున్నారు. ఈ ఆలోచనకు అనుగుణంగానే ప్రభుత్వ పథకాలకు మహనీయుల పేర్లు పెడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకానికి 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం' అని, విద్యార్థులకు మార్గనిర్దేశం చేసే కార్యక్రమానికి 'డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' అని నామకరణం చేశారు. అదేవిధంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వంటి స్ఫూర్తిప్రదాతల పేర్లను ఇతర పథకాలకు పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అంతేగాక విద్యార్థులకు అందించే పుస్తకాలు, దుస్తువులు, ఇతర వస్తువులపై ముఖ్యమంత్రి, మంత్రుల ఫొటోలు గానీ, కూటమి ప్రభుత్వ రంగులు గానీ ముద్రించవద్దని లోకేశ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పారదర్శకత, జవాబుదారీతనం లక్ష్యంగా విద్యాశాఖను నడపాలని ఆయన భావిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, సుశిక్షితులైన ఉపాధ్యాయుల ద్వారా "అమ్మలా శిక్షణ, నాన్నలా రక్షణ" అందిస్తామని, తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ఈ ప్రకటనల ద్వారా తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ చర్యల ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాలయాలను నిలపాలన్న మంత్రి లోకేశ్ సంకల్పం స్పష్టంగా కనిపిస్తోంది.

# కేరళలో దారుణం.. తల్లి, సోదరుడిని చంపి ఇంటి ఆవరణలోనే పూడ్చిపెట్టిన వ్యక్తి!

**ఎకరం భూమి పంపకాల వివాదమే హత్యలకు కారణం**

**ఆటో డ్రైవర్ అనుమానంతో రంగంలోకి దిగిన పోలీసులు**

**నిందితుడి తండ్రి అదృశ్యం కేసును కూడా తిరగదోడుతున్న అధికారులు**



కేరళలోని ఇడుక్కి జిల్లాలో ఆస్తి కోసం కన్నతల్లి, సోదరుడిని ఓ వ్యక్తి అత్యంత కిరాతకంగా హత్య చేసి, వారి మృతదేహాలను ఇంట్లోనే పూడ్చిపెట్టిన దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ జంట హత్యల కేసులో నిందితుడైన సజీ (45)ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆస్తి పంపకాల విషయంలో తలెత్తిన వివాదాలే ఈ ఘోరానికి దారితీశాయని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. పొన్నూట్టిల్ కుటుంబానికి చెందిన సజీ, అతని సోదరుడు రెజీ (40), తల్లి మేరీకుట్టి (65)తో కలిసి నివసిస్తున్నాడు. కుటుంబానికి చెందిన సుమారు ఎకరం భూమిని పంచుకోవడంపై సోదరుల మధ్య కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో ఒకరోజు రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చిన రెజీతో సజీకి వాగ్వాదం జరిగింది. మాటామాటా పెరగడంతో రెజీ ముఖంపై సజీ తీవ్రంగా దాడి చేశాడు. అతను స్పృహ కోల్పోయిన తర్వాత టవల్‌తో గొంతు నులిమి హత్య చేశాడు. ఈ హత్యను చూసిన కన్నతల్లి మేరీకుట్టిని కూడా ముఖంపై కొట్టి, ఊపిరాడకుండా చేసి చంపేశాడు. రెండు రోజుల పాటు మృతదేహాలను ఇంట్లోనే దాచిపెట్టి, ఆ తర్వాత ఇంటి ఆవరణలోనే గొయ్యి తీసి పూడ్చిపెట్టాడు. ఈ హత్యలు చేయడంలో తనకు ఎవరూ సహాయం చేయలేదని, ఒక్కడినే ఈ ఘాతుకానికి పాల్పడ్డానని సజీ పోలీసుల ఎదుట అంగీకరించినట్లు సమాచారం. దాదాపు నెల రోజుల నుంచి మేరీకుట్టి, రెజీ కనిపించకపోవడంతో చుట్టుపక్కల వారికి సజీ పొంతనలేని సమాధానాలు చెప్పాడు. అయితే, అనారోగ్యంతో ఉండే మేరీకుట్టిని తరచూ ఆసుపత్రికి తీసుకువెళ్లే ఓ ఆటో డ్రైవర్‌కు అనుమానం వచ్చింది. రెజీ చేసే పనులను సజీ చేస్తుండటంతో అతనికి అనుమానం బలపడింది. ఈ విషయాన్ని అతను అనక్కరలో నివసిస్తున్న వారి సోదరి సినికి తెలియజేశాడు. ఆమె వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది. పోలీసులు సోమవారం సజీ ఇంటికి చేరుకోగా, వారిని చూసి అతను పారిపోయేందుకు ప్రయత్నించాడు. దీంతో అనుమానం బలపడిన పోలీసులు ఇంటి ఆవరణలో తవ్వకాలు జరపగా రెండు మృతదేహాలు లభ్యమయ్యాయి. నిందితుడు సజీని మంగళవారం అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. కాగా, 2018లో వీరి తండ్రి మాథ్యూ కూడా అదృశ్యమయ్యాడు. ఆ ఘటనతో ఈ హత్యలకు ఏమైనా సంబంధం ఉందా? అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మహబూబ్ నగర్ జిల్లాలో దారుణం... నవజాతశిశువును పీక్కుతిన్న వీధికుక్కలు

**జిల్లాలోని జడ్చర్ల పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలో విషాదకర సంఘటన**

**గుట్ట పక్కన నవజాతశిశువును పడేసి వెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు**

**శిశువును కుక్కలు కొరికి తినడం చూసి పోలీసులకు స్థానికుల సమాచారం**



మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో దారుణం జరిగింది. నవజాత శిశువును వీధికుక్కలు పీక్కుతిన్న విషాదకర సంఘటన చోటు చేసుకుంది. జడ్చర్ల పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలోని గుట్ట పక్కన గుర్తు తెలియని వ్యక్తులు నవజాత శిశువును పడవేసి వెళ్లిపోయారు. అక్కడే ఉన్న వీధికుక్కలు ఆ శిశువును కొరికి తినేశాయి. శిశువు శరీర భాగాలను గుర్తించిన స్థానికులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఏం జరిగింది, నవజాత శిశువును గుట్ట పక్కన పడేసింది ఎవరు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

## తెలంగాణలో పెట్రోల్, డీజిల్ సరఫరాపై కిషన్ రెడ్డి ట్వీట్

**ఇంధన సరఫరాకు ఎలాంటి కొరత లేదన్న కిషన్ రెడ్డి**

**కొరత భయాలతో పెట్రోల్ బంకులకు ప్రజలు క్యూ కట్టవద్దని విజ్ఞప్తి**

**నిన్న పెట్రోల్ వినియోగం రోజువారి సగటుతో రెండింతలు, డీజిల్ రెండున్నర రెట్లు పెరిగినట్లు వెల్లడి**



తెలంగాణ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ సరఫరాకు ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందవద్దని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇంధన కొరత భయాలతో హైదరాబాద్ నగరం సహా పలు ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల వద్ద వాహనాలు బారులు తీరుతున్నాయి. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం కొరత లేదని ప్రకటించింది. తాజాగా, కిషన్ రెడ్డి కూడా ఆందోళన అవసరం లేదని 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. అంతేకాదు, తెలంగాణలో పెట్రోల్, డీజిల్ వినియోగం ఎలా పెరుగుతుందో గణాంకాలు పేర్కొన్నారు. పెట్రోల్ రోజువారి సాధారణ సగటు 6,920 కిలోలీటర్లుగా ఉండగా, నిన్న ఒక్కరోజే 12,875 కిలోలీటర్లు సరఫరా జరిగిందని తెలిపారు. డీజిల్ సాధారణ సగటు 9,017 కిలోలీటర్లు కాగా, నిన్న 21,295 కిలోలీటర్ల పంపిణీ జరిగినట్లు వెల్లడించారు. డిమాండ్‌కు మించి సరఫరా జరుగుతోందని కిషన్ రెడ్డి వెల్లడించారు. అందుకే సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. పుకార్లు నమ్మి పెట్రోల్ బంకుల వద్దకు వచ్చి అనవసరంగా క్యూ కట్టవద్దని పేర్కొన్నారు. అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవద్దని ప్రజలకు కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఉద్యోగం రాదన్న ఆవేదనతో అమెరికాలో తెలుగు యువకుడి ఆత్మహత్య

**షికాగోలో ఎంఎస్ పూర్తి చేసిన కర్నూలుకు చెందిన చందు**

**ఉద్యోగం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నప్పటికీ దక్కని ఫలితం**

**ఆర్థిక సమస్యలు, భవిష్యత్తుపై ఆందోళనతో ఆత్మహత్య**



అమెరికాలో కర్నూలు యువకుడు చందు ఆత్మహత్య చేసుకున్న వార్త తెలుగు రాష్ట్రాల్లో విషాదాన్ని నింపుతోంది. 26 ఏళ్ల వయసులో, ఎన్నో ఆశలతో ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్ళిన యువకుడు ఇలాంటి నిర్ణయం తీసుకోవడం అందరి హృదయాలను కలచివేస్తోంది. కర్నూలుకు చెందిన ఇరగనబోయిన చందు షికాగోలోని డీపాల్ యూనివర్సిటీలో ఎంఎస్ పూర్తి చేశాడు. ప్రస్తుతం అమెరికాలోని డొనాల్డ్ ట్రంప్ 2.0 ప్రభుత్వంలో నెలకొన్న పరిస్థితులు, హెచ్-1బి వీసా నిబంధనల మార్పుల వల్ల కొత్తగా చదువు పూర్తి చేసిన వారికి ఉద్యోగాలు రావడం సవాలుగా మారింది. చందు కూడా గత కొంతకాలంగా ఉద్యోగం కోసం తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. తన ఖర్చుల కోసం మళ్ళీ తల్లిదండ్రులపైనే ఆధారపడాల్సి వస్తోందన్న భావన అతనిని మరింత కృంగదీసింది. ఆ ఆర్థిక ఇబ్బందులు, భవిష్యత్తుపై నెలకొన్న ఆందోళన తట్టుకోలేక ఏప్రిల్ 28న తన గదిలోనే తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

## పటాన్‌చెరులో రోడ్డుపై ఖరీదైన హస్కీ జాతి శునకాలు.. వదిలేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**ఎండ వేడికి తట్టుకోలేక ఒకటి మృతి, పలు కుక్కలకు అస్వస్థత**

**జంతు ప్రేమికుల చొరవతో 8 శునకాలను కాపాడిన వైనం**



**ఘటనపై మిస్టరీ, దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**మిగిలిన వాటి ఆచూకీ కోసం వలంటీర్ల గాలింపు**



నగర శివార్లలో అత్యంత అమానవీయ ఘటన చోటుచేసుకుంది. ఖరీదైన సైబీరియన్ హస్కీ జాతికి చెందిన సుమారు 30 నుంచి 40 శునకాలను గుర్తుతెలియని వ్యక్తులు రోడ్డుపై వదిలివెళ్లారు. ఎండ వేడిమికి తట్టుకోలేక, ఆహారం, నీరు లేక అవి తీవ్ర అస్వస్థతకు గురయ్యాయి. ఈ ఘటనలో ఒక శునకం ప్రాణాలు కోల్పోయింది. పటాన్‌చెరు-శంకర్‌పల్లి మార్గంలో ఏప్రిల్ 21న గుర్తుతెలియని వ్యక్తులు ఓ కంటైనర్‌లో ఈ శునకాలను తెచ్చి వదిలి వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. చల్లని వాతావరణాన్ని ఇష్టపడే ఈ జాతి కుక్కలు, తీవ్రమైన ఎండలకు తాళలేక నీరసించిపోయాయి. వాటి రూపం నక్కలను పోలి ఉండటంతో చాలామంది దగ్గరికి వెళ్లేందుకు భయపడ్డారు. సమీపంలోని ఓ దుకాణదారుడి సమాచారంతో 'ఆసరా ఫౌండేషన్' సభ్యులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. వారు వచ్చేసరికే ఎండ నుంచి తప్పించుకునేందుకు కొన్ని కుక్కలు సమీప అడవిలోకి పారిపోగా, మరికొన్నింటిని వాహనదారులు తీసుకెళ్లారు. అక్కడ అస్వస్థతతో పడి ఉన్న 8 శునకాలను వలంటీర్లు రక్షించారు. ప్రస్తుతం వాటిని 'స్వాన్ ఎన్జీవో' సంరక్షణ కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అసలు ఇంత పెద్ద సంఖ్యలో ఖరీదైన శునకాలను ఎందుకు వదిలివెళ్లారనేది మిస్టరీగా మారింది. అక్రమ బ్రీడింగ్ కేంద్రాల నిర్వాహకులు అధికారుల తనిఖీల భయంతో వదిలించుకున్నారా? లేక వాటికి ఏమైనా అనారోగ్యం సోకిందా? అనే కోణాల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ విజయకృష్ణ తెలిపారు. మిగిలిన శునకాల ఆచూకీ కోసం వలంటీర్లు గాలిస్తున్నారు. అవి ఎక్కడైనా కనిపిస్తే వెంటనే 9949872527 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని జంతు పరిరక్షణ సంస్థ ప్రతినిధులు ప్రజలను కోరారు.

# సింధూ వైభవానికి వందేండ్లు









భారతావనికి ఎందరో వచ్చారు..శతాబ్దాలపాటు ఇక్కడ హుకుం చేశారు!దోచుకున్నంత దోచుకున్నారు!మనకు బతకడం చేతకాదని గేలి చేశారు. ఇక్కడి వాళ్లకు కట్టూబొట్టూ, నాగరికత నేర్పిందే తామని చరిత్ర రాసుకున్నారు.కానీ, మన వైభవం ఏనాటిదో చాటి చెప్పింది సింధూ నాగరికత. వేల సంవత్సరాల కిందట వందల ఏండ్లు కొనసాగిన సింధూ వైభవం.. ప్రపంచానికే పాఠం. నేటి మన మేటి జీవన విధానానికి మూలం. పరిపాలనలో సూత్రాలు, గృహనిర్మాణంలో చిత్రాలు, వ్యవసాయంలో విధానాలు.. అత్యున్నత జీవనశైలికి ఆలవాలమై, భారతదేశ అస్తిత్వాన్ని చాటి చెప్పిన సింధూ నాగరికత వైభవం వెలుగు చూసి వందేండ్లు అయింది.2024ొ% ఇది ప్రాచీన భారతదేశ వైభవం సింధూ నాగరికత బయల్పడిన శతాబ్ది సంవత్సరం. అయితే, చాలామందికి మనదేశ చరిత్ర, సంస్కృతి మూలాల గురించి అంతగా తెలియవనే చెప్పుకోవాలి. అసలు భారతదేశ చరిత్ర సింధూ నాగరికతతో మొదలవుతుంది. ఇది దాదాపు ఐదువేల ఏండ్ల ప్రాచీనమైంది. అంటే అంతకుముందు మనుషులు లేరని కాదు.. అదంతా ఆదిమ దశ. వాడిన వస్తువుల ఆధారంగా జీవిత విధానం తెలుసుకోవాల్సిందే! అదే సింధూ నాగరికతలో ప్రజలకు తమదైన పట్టణ ప్రణాళిక, ఆరాధన, లిపి సంప్రదాయాలు ఉన్నాయి.ఈ నాగరికత ప్రధానంగా సింధూ, దాని ఐదు ఉపనదులు, థార్ ఎడారిలో ఇంకిపోయిన సరస్వతీ నదుల కేంద్రంగా భారత్, పాకిస్తాన్ దేశాల్లో విస్తరించింది. ప్రసిద్ధ నగరాలైన హరప్పా, మొహెంజోదారో దేశ విభజనతో పాకిస్తాన్‌కు వెళ్లిపోయాయి. గుజరాత్‌లోని లోథాల్, రాజస్థాన్‌లోని కాలిబంగన్, హర్యానాలోని రాఖీగఢీ భారత్‌లో ప్రసిద్ధ స్థలాలు. పురావస్తు వివరాల జోలి అలా ఉంచితే%ొ% భారతీయుల ఆరాధనకు సంబంధించిన కోనేరు, పశుపతి రూపంలో శివుడు, అమ్మవారి ఆరాధనకు మూలాలు సింధూ నాగరికతలోనే ఉండటం విశేషం.వందేళ్లకు ముందు%ొ% సరిగ్గా చెప్పాలంటే 1924 సెప్టెంబర్ 20 కంటే ముందు నైలు నది ప్రవహించే ఈజిప్ట్, యూఫ్రటిస్-టైగ్రిస్ నదుల పరీవాహక ప్రాంతమైన మెసపొటేమియా (ఇప్పటి ఇరాక్) వంటి దేశాల్లోని అతికొద్ది నదీ తీర మైదానాలలోనే అత్యంత పురాతనమైన నాగరికతలు మనుగడ సాగించాయని నమ్మేవారు. కానీ, ఆ రోజున అప్పటి భారత పురావస్తు శాఖ అధికారి సర్ జాన్ మార్షల్ 'ఇలస్ట్రేటెడ్ లండన్ న్యూస్' పత్రికలో 'ఫస్ట్ లైట్ ఆన్ లాంగ్ ఫర్గాటెన్ సివిలైజేషన్' (దీర్ఘకాల విస్మృత నాగరికతపై తొలి వెలుగు) అనే వ్యాసం రాశాడు. దీంతో భారతదేశంలో కూడా ప్రపంచ నాగరికతలతో సమానంగా తులతూగిన నాగరికత ఒకటి వర్ధిల్లిందని మొట్టమొదటిసారిగా ప్రపంచానికి తెలిసింది.ఆ వ్యాసంలో మార్షల్ ఆనాటికి భారత్‌లో బయల్పడిన రెండు నగరాలు%ొ% హరప్పా, మొహెంజోదారో గురించే ప్రస్తావించాడు. ఆ తరువాత గడిచిన వందేండ్లుగా జరుగుతున్న పురావస్తు తవ్వకాల్లో అలాంటివి సుమారు రెండువేల నగరాలు వెలుగు చూశాయి. ఆ నగరాలలో బయల్పడిన పురావస్తు విశేషాల విశ్లేషణ ఈ సింధూ మైదాన ప్రాంతంలో వర్ధిల్లిన నాగరికత ప్రపంచంలోని ఇతర నదీ తీర మైదాన ప్రాంతాలకు వ్యాపించిందని తెలియజేసింది.

### అలెగ్జాండర్ కాలం నుంచే

సుమారు 2350 ఏళ్ల కిందట గ్రీకువీరుడు అలెగ్జాండర్ ప్రపంచ దండయాత్రలో భాగంగా భారతదేశ వాయవ్య సరిహద్దుల వరకు వచ్చాడు. అప్పుడు ఆయన పరివారంలోని కొంతమంది హరప్పా-మొహెంజోదారో నగరాల శిథిలాలను చూశారు. అంత పెద్దదిబ్బల వెనుక చారిత్రక ఆంతర్యమేమిటో తెలియక విస్తుపోయారట. 1826లో కూడా ఐరోపా ఖండానికి చెందిన పరిశోధకుడు ఆ దిబ్బలను చూసి ఆశ్చర్యపోయాడట. ఆ దిబ్బలలో%ొ% ప్రత్యేకించి హరప్పా దిబ్బలలో 1850లలో రైల్వే లైన్ల నిర్మాణం కోసం కాంట్రాక్టర్లు పెద్ద ఎత్తున ఇటుకలను తరలించారు.దాన్ని అప్పటి భారత పురావస్తు శాఖ అధికారి అలెగ్జాండర్ కన్నింగ్హమ్ చూస్తూ ఊరకుండిపోయాడట. చివరికి 1920లో పురావస్తు శాఖ అధికారి రఖల్ దాస్ బెనర్జీ మొహెంజోదారో దిబ్బలపైనున్న 2వ శతాబ్దం నాటి కుషాను రాజుల కాలపు బౌద్ధస్తూపం, దానికి అనుబంధంగా ఉన్న బౌద్ధ ఆరామ, విహారాలను బయల్పరిచే తవ్వకాలు చేపట్టాడు. ఆ సమయంలోనే వాటి కింద అత్యంత ప్రాచీన మహానగరపు ఆనవాళ్లు ఉండటాన్ని గుర్తించాడు.అనంతరం దశాబ్ద కాలంలో (1921-31) జరిపిన తవ్వకాలలో పాకిస్తాన్‌లోని సింధ్ రాష్ట్రంలో ఉన్న మొహెంజోదారోలో అంతకుమునుపు రెండు మూడు సహస్రాబ్దుల ముందే అత్యంత ప్రాచీన పట్టణ నాగరికత వర్ధిల్లిందని తెలిసింది. అదేకాలంలో దయారామ్ సాహ్ని అనే మరో పురావస్తు శాఖ అధికారి పాకిస్తాన్ పంజాబ్ ప్రాంతంలోని హరప్పా దగ్గర చేపట్టిన తవ్వకాలలో కూడా సమకాలికంగా మరో మహానగరం వర్ధిల్లిందని తెలిసింది. సుమారు 650 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ రెండు నగరాలూ సింధూ నది లోయలో ఉండటం వల్ల ఈ నగర నాగరికతకు 'సింధూ లోయ నాగరికత' అనే పేరు వచ్చింది.

### నాగరికత విస్తృతి

ఆ తరువాత ఈ వందేండ్ల కాలంలో ఈ నాగరికతకు చెందిన వందలాది నగరాలు వెలుగు చూశాయి. 1947లో భారతదేశం నుంచి పాకిస్తాన్ విడిపోవడం వల్ల రెండు దేశాల్లోనూ ఇప్పటివరకు సుమారు 1500 ప్రదేశాల్లో తవ్వకాలు జరిపారు. భారతదేశంలో సింధూలోయ నగరాలు సరస్వతి, తపతి, నర్మద, గోదావరి నదుల లోయల్లో కూడా విస్తరించాయని తెలిసింది. ఇంకా దక్షిణంగా కేరళలోని నీల నది, తమిళనాడులోని వైగై నది ప్రాంతాల వరకూ ఈ నాగరికత విస్తరించిందని కూడా వాదనలు ఉన్నాయి. ఉత్తర దిశలో టిబెట్‌లోని కైలాస పర్వతం వరకూ ఈ నాగరికత వ్యాప్తి చెందిందనీ పేర్కొంటారు. ఒక రకంగా చెప్పాలంటే సింధూ లోయ నాగరికత అని తొలుత పేర్కొన్న నాగరికత క్రమంగా భారతదేశం అంతటా విస్తరించిందని తెలియవస్తున్నది.

### భారత్ నుంచే వలసలు

హరప్పా, మొహెంజోదారో నగర శిథిలాల్లో లభించిన చిత్రిత పాత్రలు (పెయింటెడ్ సెరామిక్ వేర్), లిఖిత ముద్రికలు మధ్యధరా సముద్ర తీర ప్రాంతాల్లో కూడా కొన్ని పోలికలతో లభించాయి. దీంతో సింధూ నాగరికతపై ఆ ప్రాంతాల ప్రభావం ఉందని తొలుత భావించారు. మొహెంజోదారో తవ్వకాలు చేపట్టిన రఖల్ దాస్ బెనర్జీ 'ఈ సంస్కృతికి తూర్పు మధ్యధరా ప్రాంతంలోని ఐజియా సంస్కృతితో ప్రత్యక్ష పరిచయం ఉంది' అన్నాడు. 'ఇక్కడి పెయింటెడ్ సెరామిక్ వేర్, లిఖిత ముద్రికల పోలికలు క్రీట్ దేశంలోని మినోవా పురావస్తువుల్లో కనిపిస్తాయి' అని కూడా ఆయన పేర్కొన్నాడు.ఆయనే ఇంకా 'ఇక్కడి లిఖిత ముద్రికలకు, మధ్యధరా ప్రాంతంలోని మైసేనియా యుగపు చిత్రలిపికి ఒక సామ్యత కనిపిస్తుంది' అనీ అన్నాడు. ఆయన వ్యాఖ్యల ఆధారంగా సర్ జాన్ మార్షల్ సింధూ నాగరికత పశ్చిమ దేశాల నుంచి చొచ్చుకు వచ్చిన నాగరికత అని, ఆ తరువాత యుగాల్లోనూ చోటు చేసుకున్న మానవ వలసలే భారత 'దేశీయ' సంస్కృతి వృద్ధి చెందడానికి కారణం అని అభిప్రాయం వ్యక్తంచేశాడు. అయితే, అలా అని చెప్పడానికి స్పష్టమైన కారణాలూ కనిపించవనీ ఆయనే అన్నాడు. బలూచిస్తాన్‌లో లభ్యమైన చిత్రిత పాత్రలు, ఇతర వస్తువుల్లో సింధూ లోయలోని వస్తువులతో సామ్యత ఉంది. దీంతో భాషా పరమైన కారణాల నేపథ్యంలో మధ్యధరా ప్రాంతాలతో సంబంధాలు కలిగిన ద్రావిడ జాతులు అప్పటి భారత్‌లో ప్రవేశించాయనీ సర్ జాన్ మార్షల్ అన్నాడు.ఆ తరువాత కాలంలో పలువురు పరిశోధకులు ఓ పక్క సింధూ నాగరికతకు ద్రావిడ భాషా ప్రజల మూలాలు ఉన్నాయని చెప్తూనే, బయటి దేశాల నుంచి వచ్చిన ఆర్యులు ఇక్కడి సింధూ నాగరికతను నాశనం చేసి తమ వైదిక నాగరికతను భారతదేశంలో విస్తరింపజేశారంటూ సిద్ధాంతీకరించారు. అలా భారతదేశానికి అనాది కాలం నుంచే దేశీయ స్వతంత్ర రాజకీయ, సామాజిక-సాంస్కృతిక వ్యవస్థలు లేవనే అర్థం స్ఫురించేలా వ్యాఖ్యానించారు. కానీ ఇటీవల ఢిల్లీకి వాయవ్యంగా 150 కి.మీ. దూరంలో హర్యానాలో ఉన్న రాఖీగఢ్‌లో లభించిన సింధూ నాగరికత పూర్వయుగానికి చెందిన మానవ కళేబరాల డీఎన్ఏ పరీక్షలు సింధూ ప్రజలు విదేశాల నుంచి వచ్చినవారు కాదని, ఈ దేశీయులేనని, వీరికి- అండమాన్ దీవుల్లో నివసిస్తున్న ప్రజలకూ జన్యు సంబంధాలు ఉన్నాయని నిర్ధారించాయి.

### బౌధాయన శ్రౌత సూత్రంలోనూ

ఇక క్రీ.పూ. 6వ శతాబ్దానికి చెందినదిగా భావిస్తున్న 'బౌధాయన శ్రౌత సూత్ర' (18.44) లోని 'ప్రత్యయన్ అమావసుః ప్రవవ్రాజ' అనే సూత్రం 'పురూరవుడు- ఊర్వశి సంతానమైన అమావసువు వంశీకులైన గాంధార, పరశు, ఆరట్టలు పశ్చిమ ప్రాంతాలకు వలసపోయి తమ పేర్లతో గాంధార, పర్షియా, ఆరరత్ మొదలైన దేశాలను పాలించారు' అని విశదం చేసింది. టర్కీలోని బోగజ్‌కోయిలో లభించిన క్రీ. పూ. 1380 నాటి వ్యాపార సంబంధ శాసనాలు ప్రస్తావించిన ఇందర, మిత్రస్, ఉరువనస్, నాసతియ అనే దేవతలు భారత వైదిక దేవతల పేర్లే కావడం గమనార్హం.ఆ తరువాత రెండు శతాబ్దాలలో%ొ% అంటే క్రీ.పూ.12వ శతాబ్దం నాటికి భారత్ నుంచి వలస వెళ్లిన ప్రజలు గ్రీసు దేశంలోని మినోవా- మైసేనియా సంస్కృతిని నిర్మూలించి అక్కడ తమ సంస్కృతిని ప్రవేశపెట్టారు. ఆరరత్‌లోనైతే క్రీ.పూ. 3వ సహస్రాబ్దం అంతమయ్యే నాటికే అక్కడ భారత సంస్కృతి పరిఢవిల్లింది.బౌధాయన శ్రౌత సూత్రం లోని 'ప్రాణాయః ప్రవవాజ తస్యతే కురు పాంచాలః కాశీ విదేహా ఇత్యేతద్ ఆయనం ప్రప్రాజం' అనే సూత్రం 'పురూరవ- ఊర్వశి సంతానమైన ఆయు తూర్పు వైపునకు వలసపోగా అతని సంతతివారే కురు పాంచాలులు, కాశీ విదేహులు అయ్యారు' అని ప్రస్తావించింది. క్రీ.పూ.2వ సహస్రాబ్దంలో రాజస్థాన్‌లోని బనస్ లోయలో వర్ధిల్లిన కాంస్య యుగ సంస్కృతి అక్కడి (పశ్చిమం) నుంచి తూర్పు వైపున గంగా మైదానంలో ఉన్న కురు పాంచాల, కాశీ (ఉత్తరప్రదేశ్), విదేహ (వాయువ్య బీహార్) వైపు ప్రయాణించడం పురావస్తు తవ్వకాల ద్వారా కూడా రుజువైందని భారత పురావస్తు శాఖ సంచాలకులుగా పనిచేసిన బి.బి.లాల్ చెప్పారు.

### భారతీయ సంస్కృతి మూలాలు

భారత్ పాకిస్తాన్ దేశాల్లో విస్తరించిన సింధూ-సరస్వతీ నదీ తీరాల్లో వెలసిన నగరాల తవ్వకాల ద్వారా భారత దేశ సంస్కృతికి మూల రూపాలైన ఎన్నో విషయాలు వెలుగు చూశాయి. వాటిలో మత విశ్వాసాలు, లిపికి సంబంధించిన విషయాలు బాగా ఆసక్తిని రేకెత్తించాయి. మొహెంజోదారోలో వందేండ్ల కిందట విశాలమైన మందిరం, యజ్ఞవేదిక, ఉంగరం ఆకారపు శిల్పాలు (రింగ్ స్టోన్స్), సమాధులు వెలుగు చూశాయి. ఆ తవ్వకాలు చేపట్టిన రఖల్ దాస్ బెనర్జీ ఆ విశాలమైన మందిరం మధ్యలో విగ్రహం ఉండేదేమో అన్నాడు. కానీ, తదనంతర కాలంలో మందిరంగా భావించిన ఆ నిర్మాణం విశిష్ట లక్షణాలతో విలసిల్లిన కోనేరు (గ్రేట్ బాత్) అని తేలింది. రకరకాల పరిమాణాలు, రంగుల్లో లభించిన రింగ్ స్టోన్స్ ఉపరితలం, అడుగు భాగాలు వంకరటింకరగా ఉన్నాయట. వాటిని రఖల్ దాస్ భర్తరీలు అని పేర్కొన్నాడు. భర్తరీలు అంటే నిత్యం ప్రకాశించే హోమగుండాలు అని అర్థం. ఆ తరువాతి కాలపు తవ్వకాల్లో సింధూ నాగరికత ప్రజలు పూజించిన యోని, లింగం బొమ్మలు లభించాయి. వీటి సంయోజిత రూపమే తదనంతర కాలపు శివలింగంగా పరిణమించిందని చెప్పవచ్చు.


### ద్రావిడ భాష కావచ్చు

తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం మొదలైనవి ద్రావిడ భాషలు. వీటికి మూలం సింధూ ప్రజల భాష కావచ్చని కొంతమంది పురావస్తు శాస్త్రజ్ఞులు, చరిత్రకారుల అభిప్రాయం. సింధూ-సరస్వతి మైదాన నగరాల్లో లభించిన అతి ముఖ్యమైన వస్తువులు వివిధ రకాలైన చిత్రాలు, అక్షరాలతో కూడిన ముద్రికలు. వేలాదిగా లభించిన ఈ ముద్రలను స్టియటైట్, రాయి, పేస్ట్, ఏనుగు దంతాలతో చేశారు. కొన్ని రాగి కడ్డీలు కూడా లభించాయి. ఈ ముద్రికలు చాలావరకు చతురస్ర ఆకారంలో ఉన్నాయి. వాటిపైన ఇప్పటికీ సరిగా అర్థం కాకుండా ఉన్న రాతలను సర్ జాన్ మార్షల్ 'చిత్రలిపి' (పిక్టోగ్రఫిక్ స్క్రిప్ట్) అన్నాడు. వాటిపైన ఎద్దులు, కొమ్ము ఉన్న మృగం మొదలైన జంతువుల బొమ్మలు అసాధారణంగా కనిపిస్తాయి. అనంతర కాలంలో ఆ ముద్రికలపై విశేష పరిశోధన చేసిన ఐరావతం మహదేవన్ సుమారు 4 వేల ముద్రికల పైన దాదాపు నాలుగు వందల అక్షరాలతో రాసిన శాసనాలను (లెజెండ్స్) ఒక బృహత్తర నిఘంటువులో పొందుపర్చాడు. ఆయన, అస్కో పర్పోల అనే మరో విశిష్ట పరిశోధకుడు ఆ ముద్రికల పైనున్న లిపి భాష ద్రావిడ భాషలకు సంబంధించిందని భావించారు.ఒక రెండు విశిష్టమైన ముద్రికల పైన చిత్రితమైన యోగాసన మూర్తిని మార్టిమర్ వీలర్ అనే పురావస్తు శాఖ అధికారి 'పశుపతి శివుడు' కావచ్చని అభిప్రాయపడగా, ఒకరిద్దరు ఇటీవలి కాలపు పరిశోధకులు మాత్రం ఆ బొమ్మపై 'సర్ప శైలి'లో లిఖించిన అక్షరాలను 'రిషభ నామన్ కత' అని చదివి, వృషభనాథుని కొడుకు భరతుడు పాలించిన భూభాగానికే భారతదేశం అనే పేరొచ్చిందని తెలిపారు. కాగా, రెండేళ్ల కిందట చేసిన బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సింధూ లిపిని చదవడం పూర్తయిందని అన్నారు. అయినప్పటికీ ఆ లిపి, భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి తదితర విషయాలు సాధికారికంగా, శాస్త్రీయంగా ప్రజలకు ఇంకా తెలియవలసి ఉంది.

# సోషల్ లైఫ్‌లో డాక్టరేట్

**ప్రాణంగా ప్రేమించే భార్య మిమ్మల్ని వదిలిపెట్టొచ్చు.**

**బెస్ట్ ఫ్రెండ్ శత్రువుగా మారొచ్చు.**



ఏంటి? ఇంతలా భయపెట్టేస్తున్నారు!!' అని సందేహించొద్దు. ఇవే కాదు.. ఎంతో క్లిష్టమైన సమస్యలు సోషల్ లైఫ్‌లో చాలామందికి ఎదురవుతున్నాయి. తెలిసీ, తెలియక చేసిన చిన్నచిన్న తప్పిదాలు.. ఎన్నో సమస్యల్ని మోసుకొస్తున్నాయి. అందుకే%ొ% సోషల్ మీడియాలో ఠీవిగా, స్మార్ట్‌గా ముందుకు సాగాలంటే? ఇవిగో ఈ చిట్కాల్ని ఫాలో అయిపోండి. అప్పుడు మీరు సోషల్ లైఫ్‌లో డాక్టరేట్ సాధించినట్టే!ఆన్‌లైన్ ఎఫైర్స్‌ని మేనేజ్ చేయడానికి కొన్ని పరిధుల్ని నిర్ణయించుకోవాలి. ఎన్ని సమస్యలు వచ్చినా.. అయినవారితో పంచుకోవాలే తప్ప ఆన్‌లైన్ పరిచయస్తులతో షేర్ చేయొద్దు. రియల్ లైఫ్‌లో ఫ్రెండ్ చెప్పే హాయ్.. వర్చువల్‌గా వచ్చిన ఫ్రెండ్ రిక్వెస్ట్ ఒకటి కాదని గుర్తుంచుకోండి.

డ్యూయల్ సిమ్ ఫోన్లే కాదు.. డబుల్.. త్రిబుల్ సోషల్ మీడియా అకౌంట్‌లు.. వాడేస్తున్నారు. టైమ్ దొరికితే చాలు%ొ% స్వైప్ చేస్తూనే ఉంటారు.. లైక్‌లు కొడుతూనే ఉంటారు.. కామెంట్‌ల కంపోజింగ్ చూస్తే కళ్లు తిరగాల్సిందే.. అట్లుంటది మనోళ్ల సోషల్ మీడియా వాడకం. కానీ, ఎప్పుడో.. ఎక్కడినుంచో.. సింపుల్‌గా '%ఎఱ%..' అంటూ ఓ మెసేజ్ వస్తుంది. దానికి మీరు రిట్కప్లై ఇస్తారు. అది మొదలు.. వర్చువల్ వరల్డ్‌లో ఓ యూటర్న్ వస్తుంది. అక్కడ ఆగిపోకుండా.. ముందుకు వెళ్లారంటే ఊహించని ట్విస్టులు ఎదురవుతాయి. వాటి పర్యవసానాలు ఎలా ఉంటాయంటే..

**తెలియని వ్యక్తి నుంచి వచ్చిన సందేశాన్ని..**

**సందేహించకుండా, స్పందిస్తే%ొ**

**అప్పటి వరకూ కష్టపడి కూడబెట్టుకున్న సంపాదన హరించుకుపోవచ్చు.**

**సిన్సియర్‌గా నిలబెట్టుకున్న మీ క్యారెక్టర్‌పై మచ్చ పడొచ్చు.**

**రాత్రి పగలు చదివి తెచ్చుకున్న ఉద్యోగం ఊడిపోవచ్చు.**

### ట్రోల్స్ పొంచి ఉన్నాయ్..

రియల్ కాదుగా.. వర్చువల్ లైఫే కదా అని ఏది కనిపిస్తే దానికి వెంటనే స్పందించొద్దు. వెనకా ముందు ఆలోచించాలి. కనిపించిన కంటెంట్‌కి సంబంధించిన పూర్వాపరాల్ని పరిశీలించాలి. ఒకవేళ ఏదైనా సున్నితమైన అంశంగా అనిపిస్తే.. అంతే సెన్సిటివ్‌గా స్పందించాలి. సోషల్ మీడియాలో అభిప్రాయాల్ని చెప్పడం ఓ ఆర్ట్‌గా భావించాలి. అంతేకాదు.. ఎవరైనా ఏదైనా పోస్ట్ పెడితే దానిపై స్పందించడం వరకూ ఒకేగానీ.. చర్చ జరపడం మానుకోవాలి. నలుగురూ నాలుగు రకాలుగా మాట్లాడేందుకు మీరు ఊతంగా మారొద్దు.సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కంటెంట్‌ని వ్యక్తిగతంగా స్వీకరించడం మానుకోవాలి. అప్పుడే నెగెటివ్ ఆలోచనలు రాకుండా ఉంటాయి. కంటెంట్ ఏదైనా మంచి తీసుకుని చెడును పక్కకు పెట్టాలి. నోరు జారితే ఎలా వెనక్కి తీసుకోలేమో.. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కంటెంట్ కూడా అంతే! ఒక్కసారి పోస్ట్ చేశాక.. మన చేయి దాటి వెళ్లిపోతుంది. అందుకే రాసే భాషపైనే కాదు.. ఫొటోలు.. వీడియోలనూ నిశితంగా పరిశీలించి పోస్ట్ చేయండి. అప్పుడే మీరు ట్రోలర్స్ బారిన పడకుండా ఉంటారు.

### ఎక్కడ తగ్గాలో తెలియాలి

అభిప్రాయాల్ని పంచుకోవడానికే సోషల్ వీడియా వేదికల్ని ఎంచుకుంటాం. పలు అంశాలపై అభిప్రాయాలను పంచుకుంటాం. ఈ క్రమంలో కొన్నిసార్లు అర్థవంతమైన చర్చలు జరగొచ్చు. ఇంకొన్ని సార్లు గాలివాటంగా మారొచ్చు. అలాంటి సందర్భాల్లో చర్చ నుంచి తెలివిగా పక్కకు జరగడం మంచిది. మన వ్యూ పాయింట్స్‌ని బలం చెప్పాలి. మరో విషయం ఏంటంటే.. ఏదైనా అంశంపై అందరూ రెస్పాండ్ అవుతున్నారని మీరూ స్పందించొద్దు. మీకు తెలిస్తేనే దానిపై మాట్లాడండి. గుర్తుంచుకోండి.. మీ స్పందన మరో నలుగురిని ఆలోచింపజేసేలా ఉండాలి. అప్పుడే మీ ప్రొఫైల్‌కి ఫాలోవర్స్, ఫ్యాన్స్ పెరుగుతారు. ఇంకో విషయం ఏంటంటే.. మూడ్ బాగోకపోతే సోషల్ మీడియా వైపు వెళ్లకండి. డిప్రెషన్‌లో ఉన్నప్పుడు మీరు చేసే పోస్టులు భవిష్యత్తులో చిక్కులు తేవచ్చు.

### ఆన్‌లైన్ ఎఫైర్స్‌తో జాగ్రత్త

ఇంట్లో ఫ్యామిలీ సభ్యుల్ని దాటుకుని సోషల్ మీడియా సభ్యుల్ని కూడగట్టుకుంటున్నాం. పేరు, ఫొటో, ప్రొఫైల్ తప్ప మరే ఇతర ప్రూఫ్‌లు లేకుండానే ఫ్రెండ్స్‌ను నెట్‌వర్క్‌గా పెట్టుకుంటున్నాం. రోజంతా ఎన్నో విషయాల్ని పోస్ట్ చేస్తూ పంచుకుంటున్నాం. ఈ క్రమంలోనే కొన్నిసార్లు వ్యక్తిగతమైనవి కూడా షేర్ చేసుకుంటుంటారు. వాటిని ఆసరాగా చేసుకుని జరుగుతున్న మోసాలు ఎన్నో. అందుకే ఈ ఆన్‌లైన్ ఎఫైర్స్‌ని మేనేజ్ చేయడానికి కొన్ని పరిధుల్ని నిర్ణయించుకోవాలి. ఎన్ని సమస్యలు వచ్చినా.. అయినవారితో పంచుకోవాలే తప్ప ఆన్‌లైన్ పరిచయస్తులతో షేర్ చేసుకోవద్దు. రియల్ లైఫ్‌లో ఫ్రెండ్ చెప్పే హాయ్.. వర్చువల్‌గా వచ్చిన ఫ్రెండ్ రిక్వెస్ట్ ఒకటి కాదని గుర్తుంచుకోండి. ఒంటరిగా అనిపిస్తే సోషల్ మీడియా వైపు చూడొద్దు.. ఫ్యామిలీ, ఫ్రెండ్స్ దగ్గరికి వెళ్లండి. ఎందుకంటే.. ఒంటరిగా ఉన్నప్పుడు తప్పులు దొర్లే అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితుల్లో చేసే వీడియో చాట్‌లు, పోస్టు చేసే ఫొటోలు, మాట్లాడే కాల్స్.. మీతోపాటు మీ కుటుంబానికీ ఇబ్బందులు తెచ్చిపెట్టొచ్చు.

### కుటుంబమే కరెక్ట్


మనకు ఏ కష్టం వచ్చినా.. కళ్లు కుటుంబం వైపే చూడాలి. వారి నుంచే బలం పొందాలి. ఒకవేళ ఇప్పటికే ఆన్‌లైన్ ఎఫైర్స్‌తో సతమతం అవుతున్నట్లయితే.. ఫ్యామిలీ సపోర్ట్ తీసుకోండి. నిపుణుల్ని సంప్రదించి సలహాలు, సూచనల్ని పాటించండి. సోషల్ మీడియా అనేది మనలోని కళాత్మక ఆలోచనలు పంచుకునే వేదిక మాత్రమే! అంతేకానీ కంట్రోల్ లేని లైఫ్‌ని లీడ్ చేయడానికి అవకాశంగా దాన్ని ఎంచుకోవద్దు. ప్రొఫైల్‌ని క్రియేట్ చేసుకున్నప్పుడే పరిధుల్ని రాసుకోవాలి. జీవిత లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో సోషల్ మీడియాని ఓ సోర్స్‌గా వాడుకోవాలి. విలువైన కంటెంట్‌ని క్రియేట్ చేయాలి. 'పవర్ ఆఫ్ డేటా' అనే ఫార్ములా మర్చిపోకుండా సోషల్ లైఫ్‌లో సక్సెస్‌ఫుల్‌గా ముందుకు సాగిపోవాలి.

# ఇద్దరు జవాన్లను కిడ్నాప్ చేసిన ఉగ్రవాదులు ఒకరు మృతి



జమ్ము కశ్మీర్ అనంత్‌నాగ్ జిల్లాలో ఇద్దరు ఆర్మీ జవాన్లు కిడ్నాప్‌కు గురయ్యారు. కాకర్‌నాగ్ ప్రాంతం టెరిటోరియల్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు జవాన్లను ఉగ్రవాదులు ఎత్తుకెళ్లారు. అయితే, ఓ జవాన్ ఉగ్రవాదుల చెర నుంచి తప్పించుకోగా.. మరో జవాను కోసం పోలీసులు ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టగా శవమై కనిపించారు.మంగళవారం అనంత్‌నాగ్ అటవీ ప్రాంతంలో అధికారులు యాంటీ టెర్రర్ ఆపరేషన్ చేపట్టిన విషయం తెలిసిందే. ఆ సమయంలోనే టెరిటోరియల్ ఆర్మీ యొక్క 161 యూనిట్‌కు చెందిన ఇద్దరు జవాన్లను ఉగ్రవాదులు కిడ్నాప్ చేసినట్లు ఆర్మీ అధికారి ఒకరు బుధవారం ఉదయం తెలిపారు. వారిలో ఓ జవాను ఉగ్రవాదుల చెర నుంచి తప్పించుకున్నట్లు చెప్పారు. తప్పించుకున్న సైనికుడికి రెండు బుల్లెట్ గాయాలు కూడా అయినట్లు తెలిపారు. గాయపడిన జవాన్‌ను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. అతని పరిస్థితి నిలకడగానే ఉందని సదరు అధికారి వెల్లడించారు.మరోవైపు కిడ్నాప్‌కు గురైన మరో జవాను కోసం ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున గాలింపు చర్యలు చేపట్టగా.. అతని డెడ్‌బాడీ దొరికటన్లు సదరు వర్గాలు తెలిపారు. మృతి చెందిన జవాను శరీరంపై బుల్లెట్ గాయాలు ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# మానని గాయానికి మందు




వినాశనం, విస్ఫోటనం మధ్య చిక్కుకున్నది మానవ జీవితం. ఇలాంటి పరిస్థితుల్లో ఎలా చిక్కుకున్నామని ఒక్కసారి మనల్ని మనం ప్రశ్నించుకుంటే.. మనుషులకు మధ్య దూరం ఎలా పెరిగిందో సులభంగా అర్థమవుతుంది. మనిషి మూర?త్వ ఆలోచనలే ఇందుకు కారణం. దీనివల్ల ఈ ఆధునిక కాలంలో కూడా కొన్ని సమూహాలు ఇంకా నలిగిపోతూనే ఉన్నాయి. అలాంటి వారి గాయాలకు పసునూరి కథలు మందు రాస్తాయనడంలో సందేహం లేదు. పసునూరి రచనల్లో శ్రమైక జీవన సౌందర్యం ఉన్నది. కథల్లో జీవం ఉన్నది కాబట్టే అతని రచనలు అంత చిక్కగ ఉంటాయి. శ్రమజీవుల నుంచి పుట్టిన ప్రతీ వాక్యం సజీవంగా ఉంటుంది. కొన్నేండ్ల పాటు కాదు, కొన్ని తరాలనే శాసిస్తుంది. అట్లా పసునూరి రచించిన 'కండీషన్స్ అప్లయ్' పుస్తకంలోని కథలు ఆధునిక దళితుల గోసలను కండ్ల ముందుంచుతాయి. 2జీ నుంచి 5జీకి వచ్చినా మారిందేమీ లేదు. జనరేషన్ మారిందే తప్పా.. మనిషిలో ఇసుమంత కూడా మార్పు రాలేదు. ఇక్కడ కులోన్మాదం అనే మాయరోగం కరోనా కంటే వేగంగా విస్తరిస్తోందనే చేదునిజాన్ని చాటుతున్నాయి 'కండీషన్స్ అప్లయ్' పుస్తకంలోని కథలు. పాదం కింద ఒక నినాదం మొలుస్తుందనేది అక్షర సత్యం. ఊరు కాని ఊరు. దేశం కాని దేశం దాటి మనుషులను ముక్కలుగా చేస్తుంది. మనిషికి మనిషికి మధ్య దూరాన్ని పెంచుతోంది. ప్రయోగశాలలు, వైద్యాలయాల్లో కూడా అంటరానితనం ఇంకా అలానే ఉందనడంలో సందేహం లేదు. అద్దె గర్భం ద్వారా పుట్టే బిడ్డను కూడా కులమతాలతో వేరు చేస్తున్నారు ఈ కులోన్మాదులు. అమ్మతనాన్ని సైతం మైక్రోస్కోప్‌తో పరీక్షించే తరహాలో ఉంది నేటి సమాజం. తన కులానికి చెందినవారి ద్వారానే దాన్ని కొనేందుకు ప్రయత్నిస్తుంది కులోన్మాదం. కడుపుకే కనులుంటే కడుపు కోత అనుభవించేదా? అని ప్రశ్నించేదే ఇందులోని 'కండీషన్స్ అప్లయ్' కథ. ఊరిలో అంబేద్కర్ విగ్రహం పెట్టనివ్వకుండా దొర కుట్ర చేస్తే బహుజనులు తిప్పికొట్టిన ఒక ఉద్యమానికి స్ఫూర్తినిచ్చింది 'ధమ్కీ' కథ. ఆకలిని తట్టుకోలేక ఆకులు తిన్న లింగడిని ఆదుకోవాల్సింది పోయి, అతని ఆకలిని దైవత్వంతో పోల్చడం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయం. ఇలాంటి సంఘటనను చూపించిందే 'లీఫ్ మ్యాన్' కథ. పల్లె నుంచి పట్నం దాకా, పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు కులోన్మాద విషం ఎంతలా విస్తరించిందో 'ప్యూర్లీ నాన్ వెజిటేరియన్' కథ వివరిస్తుంది. కట్టుకథలు, అసత్య ప్రచారాలతో మతకల్లోలాలు జరుగుతాయని చెప్పేదే 'వాట్సప్ స్టేటస్' కథ. ఇట్లా 'కండీషన్స్ అప్లయ్' పుస్తకంలో మొత్తం 19 కథలున్నాయి. మొదటి కథ 'లీఫ్ మ్యాన్' కాగా, ఆఖరిది 'వెంటాడే పాట'. నిన్ను నువ్వు నిరూపించడానికి సాహసిస్తే, నువ్విక ఒంటరిగా మిగలవంటూ ధైర్యాన్నిస్తాయని చెప్తుందీ పుస్తకం.

# ఇది కదా ఐలమ్మ ఆశయం!



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తికావడంతో ఇటీవల ఘనంగా విజయోత్సవాలు జరుపుకొన్నది. అధికారంలోకి రాగానే చే(ఆరు) గ్యారెంటీల అమలుపై దృష్టిపెట్టిన కాంగ్రెస్ సర్కార్ వాటిలో ఒక్కటి, రెండు మాత్రమే, అవి కూడా అరకొరగా అమలుచేసింది. దీంతో ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. పాలకులం కాదు, సేవకులమని కాంగ్రెస్ నాయకులు మొదటినుంచీ చెప్తున్నారు. తమది ప్రజా పాలన అని చెప్తూ ప్రజాదర్బార్‌లు కూడా నిర్వహించారు. ఇది ప్రజాపాలనకు నిదర్శనమని వందిమాగధులు వంత పాడుతున్నారు. ముఖ్యమంత్రి కూడా ప్రజల్లో కాంగ్రెస్‌ప్రాబల్యం తగ్గకుండా చూసేందుకు ప్రయత్నిస్తున్నా రు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం న్యూయార్క్ వలె మారబోతున్నదని ప్రకటించారు. అంతేకాదు, మన దేశంలోని రాష్ట్రాలతో కాదు, ఇతర దేశాలతో తాము పోటీ పడుతున్నామని కూడా సెలవిచ్చారు. గత ప్రభుత్వం ప్రకటించిన నోటిఫికేషన్ల ద్వారా 55 వేల ఉద్యోగాలు భర్తీచేసి అపాయింట్‌మెంట్ ఆర్డర్లకు ఎల్బీ స్టేడియాన్ని అడ్డాగా మార్చారు. అయితే, మాటలు చెప్పడం సులువే, అమలు, ఆచరణే కష్టం. చాకలి ఐలమ్మ వర్ధంతి సభలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా ఆమె మనమరాలును నియమిస్తున్నామని సీఎం ప్రకటించారు. ప్రతిష్టాత్మక కోఠి మహిళా కళాశాలకు ఐలమ్మ పేరు పెట్టడం ఆమెకు నిజమైన నివాళి అని ముఖ్యమంత్రి చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు ఇది కొంతవరకు ఊరటే. దొరల గడీలను బద్దలుకొట్టి, పెత్తం దారీతనానికి పాడె కట్టిన ధీరవనిత ఐలమ్మ. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ఆమె పోరాడారు. భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించాలనే లక్ష్యంతో పోరు సలిపారు. ఐలమ్మకు కావాల్సింది పేరు కాదు, వట్టి హామీలు, మాటల గారడీతో ఈ వర్గాలను మభ్యపెట్టడం అసలు కానే కాదు, ఆయా వర్గాలకు భూములు పంచి, జీవనోపాధి కల్పించి వారి సామాజిక హోదాను పెంచడమే ఐలమ్మ సంకల్పం. అయితే, ఈ వర్గాల బలహీనతలను సొమ్ము చేసుకొని అసలైన అధికారాన్ని భూస్వాములైన పెట్టుబడిదారులు అనుభవిస్తున్నారు. భూమిని పునఃపంపిణీ చేయడం ద్వారా సామాజిక న్యాయాన్ని సాధించవచ్చు. తద్వారా భూ యాజమాన్యంలో ఉండే అసమానతలను రూపుమాపవచ్చు. అందుకే, 'ఒట్టి మాటలు కట్టిపెట్టవోయి గట్టిమేలు తలపెట్టవోయి' అన్న గురజాడ మాటల సాధన చాకలి ఐలమ్మకు అసలైన నివాళి. అదే ఆమె ఆశయం కూడా. 1948 సెప్టెంబర్‌లో భారత్‌లో తెలంగాణ విలీనమైనప్పటికీ, ఎస్టేట్ల చట్టం రద్దయినప్పటికీ, 1973లో అప్పటి కాంగ్రెస్ సర్కార్ భూ పంపిణీ చట్టాన్ని తీసుకువచ్చి, 1975లో ఆ చట్టాన్ని అమలుచేసింది. ఈ రెండేండ్లలో భూస్వాములందరూ తమ భూములను బినామీ పేర్లపై మార్చుకున్నారు. తద్వారా చట్టాల పరిధిలోకి భూములు రాకుండా తప్పించుకున్నారు. దీనికి అప్పటి అధికార, ఉద్యోగ యంత్రాంగం తోడ్పడింది. ప్రస్తుతం పట్టణ భూ పంపిణీ చట్టాలను పూర్తిగా రద్దుచేశారు. దీంతో కొంతమంది భూస్వాములు వందల ఎకరాలను ఆక్రమించి ఫ్యాక్టరీలు, ఫామ్‌హౌజ్‌లు నిర్మించుకొని భూమిని అట్టిపెట్టుకున్నారు. అదే సమయంలో కార్పొరేట్ సంస్థలు ఉనికిలోకి వచ్చాయి. ఇది పాతకాలం నాటి జమిందారీ వ్యవస్థను తలపిస్తుంది. ధరల నిర్ణయంతో పాటు, భూముల కేంద్రీకరణ అంశం ఈ కార్పొరేటీకరణలో ప్రధానంగా ముందుకువచ్చింది. దీన్ని సమర్థిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు కూడా తీసుకువచ్చాయి. తెలంగాణలో ఎస్సీలు సుమారు 14.28 శాతం మంది ఉన్నారు. బీసీలు 40 శాతానికి పైగా ఉన్నారు. ఇతర బలహీనవర్గాలు 20 శాతం వరకు ఉండవచ్చు. మొత్తంగా ఈ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల జనాభా 75 శాతం వరకు ఉంటుంది. కానీ, వీరిలో 29.97 శాతం మంది చేతుల్లో అసలు భూమే లేదు. అయితే, మిగిలిన 45 శాతం మంది చేతుల్లో 30 శాతం సేద్యపు భూమి మాత్ర మే ఉన్నది. మిగిలిన 70 శాతం సేద్యపు భూమి 25 శాత మే ఉన్న భూస్వాముల చేతుల్లో ఉన్నదని సెన్సు ఒక అధ్యయనంలో వెల్లడించింది. ఇది భూస్వామ్య వ్యవస్థను పరిరక్షించడమే. ప్రపంచంతో పోటీ పడాలంటే దక్షిణ కొరియాలో మాదిరిగా భూ గరిష్ఠ పరిమితిని ఏడున్నర ఎకరాలుగా నిర్ణయించాలి. చైనా వలె 17 రోజుల్లో భూ పంపిణీ చట్టాలను అమలుచేయండి. మన దేశంలో పంచిన మొత్తం భూమిలో ఒక్క పశ్చిమబెంగాల్‌లోనే 20 శాతం పంచా రు. మన రాష్ట్రంలో వామపక్ష సిద్ధాంతాలకు కాలం చెల్లకుండా ఉండాలంటే భూ పంపిణీపై పోరాటం చేయాలి. అదే చాకలి ఐలమ్మకు అసలైన నివాళి. భూ పంపిణీ చేసి సామాజిక తెలంగాణ తేవాలి. అప్పుడే ఐలమ్మ ఆశయం నెరవేరుతుంది.

# పర్సనల్ ట్రైనర్‌గా చాట్‌జీపీటీ

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వాడకం రోజువారీ జీవితంలో వేగంగా విస్తరిస్తోంది. ప్రయాణాల ప్లానింగ్ నుంచి ఆఫీస్ పనుల వరకు సాయం చేస్తున్న ఏఐ, ఇప్పుడు బరువు తగ్గడం లాంటి వ్యక్తిగత లక్ష్యాల సాధనలోనూ కీలక పాత్ర పోషిస్తోంది. దీనికి నిదర్శనమే హసన్ అనే 'ఎక్స్' (ట్విట్టర్) యూజర్ కథ. అతను చాట్‌జీపీటీ సహాయంతో ఏకంగా 27 కిలోల బరువు తగ్గి అందరి దృష్టినీ ఆకర్షించాడు.హసన్ జిమ్‌కు వెళ్లలేదు, ఖరీదైన డైట్ ప్లాన్‌లు పాటించలేదు. బదులుగా, చాట్‌జీపీటీని తన పర్సనల్ ట్రైనర్‌గా, గైడ్‌గా వాడుకున్నాడు. రోజూ క్రమం తప్పకుండా సరైన ప్రాంప్ట్‌లు (ప్రశ్నలు/ఆదేశాలు) ఇస్తూ ఒక పద్ధతి ప్రకారం ముందుకు సాగాడు. "చాట్‌జీపీటీని నా పర్సనల్ ట్రైనర్‌గా భావించి 27 కిలోలు తగ్గాను. రోజూవారీ క్రమశిక్షణ, సరైన ప్రాంప్ట్‌లు నాకు ఒక పద్ధతిని నేర్పాయి" అని హసన్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు.బరువు తగ్గాలనుకునే ఇతరులకు స్ఫూర్తినిస్తూ, తాను ఉపయోగించిన 7 కీలకమైన ప్రాంప్ట్‌లను కూడా అతను షేర్ చేశాడు. వీటిలో శరీర విశ్లేషణ, లక్ష్య నిర్ధారణ, బడ్జెట్‌లో దొరికే పదార్థాలతో మీల్ ప్లాన్, ఇంట్లోనే పరికరాలు లేకుండా చేసుకునే వర్కవుట్లు, తీపి తినాలనే కోరికను నియంత్రించే చిట్కాలు, అలవాట్లను ట్రాక్ చేసే సిస్టమ్, మానసిక స్థైర్యం కోసం సూచనలు, వారానికోసారి పురోగతిని సమీక్షించుకోవడం వంటివి ఉన్నాయి.సరైన మార్గదర్శకత్వం, క్రమశిక్షణతో పాటు ఏఐని తెలివిగా ఉపయోగించుకుంటే జిమ్ లేదా కఠినమైన డైటింగ్ లేకుండానే బరువు తగ్గడం లాంటి లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చని హసన్ అనుభవం తెలియజేస్తోంది.

# మనసూ.. మస్తిష్కాలను మేల్కొల్పే కథ



మనిషి మాటలు నేర్చినప్పుడే కథ పుట్టింది. అక్షరాలతో పెరిగింది. అమ్మ చెప్పింది కథ. ఊహాశక్తికి రెక్కలు తొడిగింది కథ. బతుకుకు అద్దం పట్టింది కథ. ఇంతకూ కథాక్రమం బెట్టిదనిన.. సాహిత్యాన్ని కాలం, రచనా విధానాల ఆధారంగా చూసినప్పుడు అది ప్రాచీన, ఆధునిక సాహిత్యంగా విభజించబడుతుంది. కథా సాహిత్యంపై పూర్తి అవగాహన లేనివారు కథను ఆధునిక సాహిత్యంగానే పరిగణిస్తారు. అలా కథా పరిధిని, సాహిత్యంలో దాని స్థాయిని సరిగా అర్థం చేసుకోలేకపోతున్నారు. ఒక అంశం/ విషయం గురించి వివరించాలంటే దానిగురించి కొంత తెలిస్తే సరిపోతుంది. కానీ, ఒక అంశాన్ని విమర్శించాలంటే మాత్రం దాని పుట్టుక, పరిధి, విస్తృతి గురించి క్షుణ్ణంగా తెలుసుకోగలగాలి. అప్పుడే ఆ విమర్శకు విలువ ఉంటుంది. కథ గురించి పూర్తి అవగాహన రావాలంటే మొదట దాని పుట్టుక గురించి తెలుసుకోవాలి. అందరూ అనుకుంటున్నట్టుగా కథ అనేది ఆధునిక సాహిత్యం కాలంలో పుట్టిన పసిపాప కాదు. సాహిత్యం ఊపిరి పోసుకోవటానికి ముందే పుట్టి, ప్రపంచాన్ని, ప్రజల మనో సామ్రాజ్యాన్ని పాలించిన నిత్యనూతన అమర చక్రవర్తి. కథ గురించిన మొదటి ప్రస్తావన మనకు అగ్ని పురాణంలో కనపడుతుంది. అందులో సహజమనిపించే అసహజమే కథ అని వర్ణించబడింది. దీన్నిబట్టి చూస్తే కథ అనేది లిఖిత పురాణేతిహాస సాహిత్యం కంటే ప్రాచీనమైనదని తెలుస్తుంది. అంతేకాకుండా అందులో కథను ఏడు రకాలుగా వర్గీకరించారు. అవి కథ, ఆఖ్యాయిక, పరికథ, ఖండ కథ, ఉప కథ మొదలైనవి. ఇందులో ఆఖ్యాయిక వాస్తవిక ఇతివృత్తం గలది అని, కథ అంటే కల్పిత ఇతివృత్తం కలది అని వర్ణించబడింది. అక్షరయుత భాష సైతం నేర్వకమునుపే భావప్రసారమే సాధనంగా ఉండే కాలంలో మానవుడు తనలోని కళాత్మకతను వ్యక్తీకరించడానికి ఎన్నుకున్న సాధనమే కథ. తను చూసిన విడివిడి పూసల వంటి సన్నివేశాలు, సంఘటనలకు తనలోని ఊహాశక్తి సూత్రాన్ని జోడించి దాన్ని ఒక మంచి హృదయాకర్షణీయమైన రూపంగా సృష్టించగలిగాడు. ఆ ఊహాశక్తి కథకుడి ఆలోచనలకు సంతృప్తి ఇచ్చినప్పటికీ, ఎక్కువ కాలం శ్రోతల మనసును ఆకట్టుకోలేకపోయింది. అందువల్ల అతడు కథను మరింత రసవత్తరంగా తీర్చిదిద్దేందుకు అందులో సందర్భోచితంగా అందమైన, మనసును ఆకట్టుకునే అల్లికలను, వర్ణనలను మిళితం చేయసాగాడు. అలా కథకు రూపం ఇచ్చే అల్లికలు 'రచయిత మెదడుకు సానపడుతూ, శ్రోత మనసును మరింతగా ఆకట్టుకోసాగాయి'. కథకు ప్రాణం పోసే వర్ణనలు 'రచయిత మనసులోని అనుభూతులకు ఒక సజీవ రూపాన్ని కల్పిస్తే, శ్రోతను ఊహా లోకంలోకి ఎత్తుకెళ్లి, మధుర జ్ఞాపకాలను అందించసాగాయి.' అంతేకాక కథ ప్రసరణ ముఖ్యంగా ఆశు రూపంలోనే సాగుతుంది. అలా కథ సారాంశాన్ని గుర్తుంచుకొని, తమదైన ఊహల్ని, అనుభూతులను, తమలోని చిలిపి ప్రణయ భావాలను కొత్తగా జత చేస్తూ, దానిని నిరంతరం సరికొత్తగా ముస్తాబు చేస్తుంటారు. అందుకే కథ అనేది 'మనసు (అనుభూతులు) %-% మెదడు (ఆలోచనలు)ల మేలిమలుపుగా' అభివర్ణించబడుతుంది. మొదట్లో వచనం రూపేణా మాత్రమే ప్రసరణ జరిగిన కథ తదనంతర కాలంలో క్రమబద్ధమైన పదవిరుపుల చేత లయను పొంది, మధురమైన గాత్రరూపేణా పాటలుగా తన ఉనికిని మెరుగుపరుచుకుంది. అలా కథ జనాకర్షణకు అవసరమైన మార్పులను అందిపుచ్చుకుంటూ, తన అస్తిత్వాన్ని పదిలపరుచుకున్నది. ఇదంతా అక్షర రూపం పొందని భాషా ప్రయోగం కంటే ముందే జరిగింది. అంటే కథ అనేది లిఖిత సాహిత్యం కంటే ప్రాచీనమైనది, సంఘ మానవుని తొలి కళాభివ్యక్తి రూపంగానూ ప్రసిద్ధమైనది. కథ అంటే వర్ణనలు, కథనం కూర్చటమే కాదు, కాలాతీతంగా మనసులను హత్తుకోగలిగి ఉండాలి. బృహత్కథ, చందమామ, పేదరాశి పెద్దమ్మ, భట్టి విక్రమార్క కథలే అందుకు ఉదాహరణ. నిర్మాణాత్మకత దృష్ట్యా మరికొన్ని కథలు కథకు నిదర్శనంగా గుర్తుండిపోతాయి. అందులో తొలి వరసలో నిలువదగినది బృహత్కథ. తెలుగువాడైన గుణాఢ్యుడు రాసిన బృహత్కథ ప్రపంచ కథా సాహిత్యానికే నడకలు నేర్పిన సూత్రప్రాయ ఉద్గ్రంథం. లిఖిత అక్షర జ్ఞానం పొందిన తర్వాత పురాణేతిహాసాలు కావ్యాదులు వెలువడ్డాయి. పురాణేతిహాసాలలో దైవత్వ అంశాలు, ఆముష్మిక జీవితాంశాలు ప్రధాన ఇతివృత్తాలుగా, కారణజన్ములు, చక్రవర్తుల జీవితాలు, ప్రణయ తత్వాలు ఇతివృత్తాలుగా కావ్యాదులు వెలువడ్డాయి. అంతేకాక ఈ సాహిత్యం జటిల గ్రాంథిక భాషలో ఉండటం, సామాన్యుల ప్రజల జీవితాలను స్పర్శించకపోవడం వల్ల ఇవి సామాన్య జన బాహుళ్యంపై అంతగా ప్రభావం చూపలేకపోయాయి. దాంతో సామాన్యుల జీవితాలను, వారి సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడానికి, లిఖిత సాహిత్య జ్ఞానాన్ని సామాన్యులకు పరిచయం చేయడానికి సాహిత్యకారులకు కనపడిన ఒకే ఒక్క మార్గం కథ. అలా మొదటగా కథలు కావ్య ప్రక్రియలో ప్రవేశించి, కథా కావ్యాలుగా పరిణతి చెందాయి. ఆ పరంపరలో తొలిసారి కేతన దశ కుమార చరిత్ర అనే కావ్యంను కథా రూపేణా అనువదించారు. కథలను కావ్యాలలో ప్రవేశపెట్టి కథా కావ్యాలుగా మార్చే క్రమంలో ఒక పెద్ద సవాలు ఎదురైంది. అదే అటు లిఖిత సాహిత్యకారులను, ఇటు నిరక్షరాస్యులను ఆకట్టుకోవాల్సి రావటం. అందుకోసం రచనా ప్రకారం అందులో సాహిత్య నియమాలను జొప్పించి అటు శిష్ట సాహిత్యవేత్తలను, ఇతివృత్తంలో సామా న్య జీవన విధానాలను, వారి సంస్కృతి సంప్రదాయాలను మిళితం చేస్తూ, ఇటు జానపదులను మెప్పించటంలో కథా కావ్యాలు మరింత సఫలమయ్యాయనే చెప్పవచ్చు. అందుకు జక్కన రాసిన విక్రమార్క చరిత్రను సజీవసాక్ష్యంగా చూపించవచ్చు. విక్రమార్కుడి జీవితాన్ని అద్భుతమైన వర్ణనలతో వివరిస్తూనే, అతడి సాహస గాథలను, అద్భుతమైన మానవాతీత శక్తులను సామాన్య జీవన విధానం, సంస్కృతులతో సందర్భోచితంగా ముడిపెడుతూ ఎంత గొప్ప కథాకావ్యంగా తీర్చిదిద్దారంటే ఎన్ని శతాబ్దాలు గడిచినప్పటికీ విక్రమార్కుని పేరు తెలియనివారు ఉండరనటం అతిశయోక్తి కాదు అనేంతలా. అలా ప్రజాదరణ కోసం, తమ అస్తిత్వాన్ని పదిలపరుచుకోవడం కోసం అనేక ప్రక్రియలు, రచనలు కథారూపంలోకి మార్చబడినాయి. ఉదాహరణకు రాజశేఖరుడి విద్ధసాల భంజిక అనే నాటకం తర్వాతి కాలంలో మంచన కేయూరబాహు చరిత్రగా, భాగవత పురాణం జన వ్యవహారంలో హరికథలుగా మారడమే. తొలినాళ్లలో పురాణేతిహాస కావ్య ప్రబంధాల వలనే కథలో కూడా కొన్ని రసాలు నిబద్ధం చేయబడ్డాయి. అవి ఆది- భయానక, మధ్య-కరుణ, అంత్యంలో అద్భుతం. కానీ, జానపదులు వీటితో పాటు మరో రసం కూడా కథలో చేర్చుకున్నారు. అదే వీర రసం. ఒక రకంగా చెప్పాలంటే అదే వారి కథల్లో ప్రధానాంశం. సమాజంలో ఉన్న అన్యాయాన్ని ఎదిరించినవారిని, మంచి కోసం, సమాజం కోసం, జన్మభూమి కోసం ప్రాణాలు సైతం లెక్కచేయక పోరాడిన వీరులను దేవుళ్లుగా అభివర్ణిస్తూ, వారి సాహసాలను, పోరాటాలను, పూర్తి జీవితాన్ని ఒక కథగా కూర్చుతూ, భవిష్యత్తు తరాలకు ఉగ్గు పాలతో నేర్పిస్తారు. అవే వీరగాథలు. ఉదాహరణకు పండుగ సాయన్న మియ్యసాబ్ కథలు. వీరు ఆ వీరుల త్యాగాలను, స్ఫూర్తిని మరుగున పడకుండా, వారు చూపిన ధైర్య సాహసాలను భావితరాలు అలవర్చుకోవాలని వాటిని గానం కట్టి పాటలుగా పాడుతారు, అవే వీరగాథ గేయాలు. తర్వాత వాటిని ప్రదర్శన రూపాలుగా మలిచి, రంగస్థలంపై కూడా ప్రదర్శించసాగారు. ఆ వీరగాథ ప్రదర్శన కళారూపమే బుర్రకథ. ప్రాచీనకాలంలో వర్ణన ప్రధానంగా సాగిన సాహిత్యం తర్వాతికాలంలో భావ ప్రధానంగా పరిణామం చెందింది. అలాగే వర్ణన ప్రధానంగా ఉన్న కథ కూడా నవల రూపేణా విషయ ప్రధానంగా మారి, కథానికగా పరిణతి చెందింది. నాటి అద్భుత, వీర సమన్వయ గర్భిత కాలం నుంచి నేటి విషయ వ్యక్తీకరణ కాలం వరకు కథ భౌతిక రూపంలో ఎన్ని మార్పులు వచ్చినప్పటికీ రచన, కూర్పు, వ్యక్తీకరణ, పాఠక ఆకర్షణ మొదలైన అంశాల సఫలత అనేది మనసు (అనుభూతులు)- మెదడు (ఆలోచనలు)లతో పెనవేసుకున్న అవినాభావ సంబంధాన్ని మాత్రం అవిరళంగా కొనసాగిస్తూనే ఉన్నది.

# బతుకమ్మ లేని తల్లిని ఊహించలేం



'ఉద్యమకారులు, కవులు, కళాకారులు, మేధావుల ఏకాభిప్రాయంతో 'తెలంగాణ తల్లి' ఇలా ఉండాలని నిర్ణయించి నాడే ఆ తల్లిని హుందాగా రూపొందించారు. నేడు ఆ ఆకృతిని బోసిపోయినట్టుగా మార్చడం రాష్ట్రానికే సిగ్గుచేటు. కేసీఆర్ ఆనవాళ్లను లేకుండా చేస్తానని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి ఆ దిశగానే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నట్టుంది' అని తెలంగాణ ఉద్యమకారుడు, నాగర్‌కర్నూల్‌కు చెందిన కవి వనపట్ల సుబ్బయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన 'నమస్తే తెలంగాణ'తో ముచ్చటించారు.

**తెలంగాణ తల్లి మార్పు విషయంలో ఓ కవిగా మీ అభిప్రాయం ఏమిటి?**

వనపట్ల సుబ్బయ్య: బతుకమ్మ లేని తెలంగాణ తల్లిని ఓ అభిమానిగా, ఓ కవిగా ఊహించుకోలేకపోతున్నా. ఓ రాజకీయ పార్టీనో లేక ఓ రాజకీయ నాయకుడో పెట్టింది కాదు బతుకమ్మ. తెలంగాణ లో అనాది నుంచి వారసత్వంగా వస్తున్న సంప్ర దాయం. 50 ఏండ్ల పాటు తెలుగు తల్లిగా ఉన్నటువంటి తెలంగాణలో మనకంటూ ఒక 'తెలంగాణ తల్లి' ఉండాలనే ఆలోచన చేసిన మొట్ట మొదటి వ్యక్తి కేసీఆర్. అలాంటి తెలంగాణ తల్లి విగ్రహంలో నాటి ఉద్యమకారులు బతుకమ్మకు ప్రముఖ స్థానం కల్పించారు. అలాంటి బతుకమ్మను నేటి తెలంగాణ తల్లి నుంచి వేరు చేయడం సిగ్గుచేటు.

**తెలంగాణ తల్లి విగ్రహం ఎప్పుడు వెలుగులోకి వచ్చింది? ఎప్పుడు, ఎక్కడ ఆవిష్కరించారు?**

తన చేతిలో బతుకమ్మ పెట్టుకొని ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం తొలిసారిగా 2006లో కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో ఆవిష్కరింపబడింది. ఆ త ర్వాత తెలంగాణ తల్లి మనకు ఆరాధ్య దైవమైంది. ఏ తల్లయినా బట్టలు చినిగిపోయి ఉండాలని కోరుకోదు. అందుకే నాటినుంచి ఆభరణాలు, కిరీటం చేయించి అమ్మగా కొలుచుకుంటున్నాం.

**తెలంగాణ తల్లి రూపుమార్చాలనే ఆలోచన కాంగ్రెస్ పార్టీకి ఎందుకొచ్చిందంటారు.?**

తెలంగాణ తల్లి విగ్రహాన్ని మీరు అధికారంలో ఉండి పెట్టలేకపోయారు. అందుకే, ఇప్పుడు మేము పెడుతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలకు పోతున్నది. కానీ అది వాస్తవానికి విరుద్ధం. 2006లోనే రాష్ట్ర వ్యాప్తంగా వేలకొద్దీ తెలంగాణ తల్లి విగ్రహాలు కొలువుదీరాయి. అమరవీరుల స్తూపం వద్ద ఏర్పాటుచేసిన విగ్రహం కావచ్చు, ప్రపంచ తెలుగు మహాసభలలో ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా పూజలందుకున్న తెలంగాణ తల్లి కావచ్చు.. ఇవన్నీ గతంలో ఏర్పాటుచేసినవే. రాష్ట్రంలో మూలమూలన తెలంగాణ తల్లి విగ్రహాలున్నప్పటికీ మళ్లీ పెట్టాలనే ప్రభుత్వ ఆలోచన వెనుక కేసీఆర్ ఆనవాళ్లను చెరిపివేయాలనే కుట్రలు కనపడుతున్నాయి.

**అంటే సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడమే మంచిదని మీ అభిప్రాయమా?**

నూటికి నూరు శాతం నా అభిప్రాయం అదే. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం ఎదురుగా ప్రతిష్ఠించుకుందామనుకొని, అందుకోసం స్థలాన్ని కూడా సేకరించుకొని పెట్టుకున్నది. ఆలోపు అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ఆ పనికి ఆగిపోయింది. ఆ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి అవకాశం ఇచ్చారు. ఆ అవకాశాన్ని కాంగ్రెస్ నాయకులు సద్వినియోగం చేసుకోకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. అందుకు ఉదాహరణే సచివాలయం ముందు రాజీవ్‌గాంధీ విగ్రహ ప్రతిష్ఠాపన. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించాల్సిన చోట, అసలు తెలంగాణకు, తెలంగాణ ఉద్యమానికి ఏ మాత్రం సంబంధంలేని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం తెలంగాణ అస్తిత్వాన్ని అణగదొక్కాలని చూడటమే. దానితోనే ఆగకుండా తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని కూడా మార్చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. తెలంగాణ తల్లి, బతుకమ్మలను వేరు చేయడం ఇంకా విచారకరమైన విషయం.

**కాంగ్రెస్ రూపొందించిన తెలంగాణ తల్లి మీకెందుకు నచ్చడం లేదు?**

సచివాలయంలో పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహం చేతిలో అభయహస్తం ఉంది, అది చేయిగుర్తును పోలినట్టుగా ఉన్నది. ఆ చేతిలో బతుకమ్మ ఉంటే మాకు, తెలంగాణ ప్రజలకు గౌరవంగా ఉంటుంది. బతుకమ్మ లేని తెలంగాణ తల్లిని ఒక కవిగా నేను ఊహించుకోలేకపోతున్నా.

**ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠించిన కొత్త తెలంగాణ తల్లి విగ్రహం వెనుక పరాయి కుట్రలేమైనా దాగున్నాయని మీకు అనిపిస్తున్నదా?**

వంద శాతం అనిపిస్తున్నది. తెలంగాణ ఉద్యమ సమయంలో రెండు కండ్ల సిద్ధాంతాన్ని ప్రదర్శించిన చంద్రబాబు ప్రస్తుతం ఆంధ్రప్రదే శ్‌కు సీఎంగా ఉన్నాడు. ఆయన శిష్యుడు రేవంత్‌రెడ్డి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా ఉన్నారు. గత పదేండ్లలో కేసీఆర్ చేసిన అభివృద్ధి ఆనవాళ్లను ఈ ఇద్దరు కలిసి తుడిచేయాలనే కుట్రలు చేస్తున్నట్టు ప్రస్ఫుటంగా అర్థమవుతున్నది. ఆ కుట్రలో భాగమే ఉద్యమ సమయంలో తయారు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం మార్చివేసి అబాసుపాలవుతు న్నది.

**సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడం మంచి నిర్ణయమేనా?**

సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడమనేది హర్షించదగిన విషయం ఎంతమాత్రమూ కాదు. ఎందుకంటే రాష్ట్రంలోని నలుమూలల నుంచి ప్రజలు నగరానికి వస్తుంటారు, పోతుంటారు. ఆ తల్లి విగ్రహాన్ని చూడాలనుకున్నప్పుడు సచివాలయ పోలీసు సిబ్బంది వారిని లోపలికి అనుమతించే ఆస్కారం ఉండదు.

**అమరజ్యోతి గురించి మీరేమైనా చెప్పదలచుకున్నారా?**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడాలనే కోరిక నాదే కాదు, నాలుగుకోట్ల తెలంగాణ ప్రజలది కూడా. అరువై ఏండ్లు పోరాడినా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించకపోవడంతో, ఇక తెలంగాణ రాష్ట్రం రాదేమోనని, మేము ఆత్మబలిదానాలు చేసుకుంటేనైనా తెలంగాణ ప్రకటిస్తారేమోనన్న ఆశతో కొంతమంది యువకులు ఆత్మహత్య చేసుకున్నారు, అగ్నికి ఆహుతయ్యారు. వారి ఆశయాలకనుగుణంగా ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. అలాంటి తెలంగాణ రాష్ట్రంలో బంగారు బాటగా దూసుకెళ్తున్న క్రమంలో పరాయి శక్తులు మళ్లీ తెలంగాణపై పడ్డాయి. అందులో భాగంగానే తెలంగాణ తల్లి విగ్రహ రూపంలో మార్పు, ఆ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేయడమే. ఇది తెలంగాణకు క్షేమదాయకం కాదు. ప్రభుత్వం ఇకనైనా పునరాలోచించుకొని తెలంగాణ తల్లి విగ్రహ మార్పులో వెనక్కి తగ్గాలి. లేకుంటే తెలంగాణ ప్రజలు సహించరు.

# పెన్షన్ ఏకంగా 7.5 రెట్లు పెరగనుందా!





ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఖాతాదారులకు , పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వం త్వరలో ఒక తీపి కబురు అందించబోతోంది. ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న కనీస పెన్షన్ పెంపు అంశంపై ఇప్పుడు తీవ్రంగా చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ కింద అందుతున్న కనీస పెన్షన్ రూ. 1,000 నుండి ఏకంగా రూ. 7,500 వరకు పెంచాలని ప్రభుత్వం యోచిస్తోంది.చాలా కాలంగా కార్మిక సంఘాలు ఈ కనీస పెన్షన్‌ను పెంచాలని డిమాండ్ చేస్తున్నాయి. దీనికి సంబంధించి పార్లమెంటరీ కమిటీ కూడా సానుకూల సిఫార్సులు చేసింది. ప్రభుత్వం ఈ ప్రతిపాదనను సీరియస్‌గా తీసుకుంటే, పెన్షనర్ల ఆదాయం 7.5 రెట్లు పెరుగుతుంది. దీనివల్ల దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది వృద్ధ పెన్షనర్లకు ఆర్థికంగా పెద్ద ఊరట లభిస్తుంది.పెన్షన్ పెంపుతో పాటు, ఈపీఎఫ్‌ఓ మరో సంచలన మార్పుకు సిద్ధమవుతోంది. ఇకపై పీఎఫ్ డబ్బులు తీసుకోవడం మరింత సులభతరం కానుంది. త్వరలోనే ఏటీఎంల ద్వారా పీఎఫ్ విత్‌డ్రా చేసుకునే సౌకర్యాన్ని తీసుకురావాలని అధికారులు ప్లాన్ చేస్తున్నారు. దీనివల్ల అత్యవసర సమయంలో డబ్బు కోసం రోజుల తరబడి వేచి చూడాల్సిన అవసరం ఉండదు. అలాగే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 8.25% వడ్డీ రేటును కూడా ప్రభుత్వం త్వరలో ఖరారు చేసే అవకాశం ఉంది.గతంలో పీఎఫ్ డబ్బులు రావాలంటే నెలల తరబడి సమయం పట్టేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 8.31 కోట్ల క్లెయిమ్‌లను పరిష్కరించి రికార్డు సృష్టించింది. ఇందులో విశేషమేమిటంటే.. దాదాపు 71 శాతం అడ్వాన్స్ క్లెయిమ్‌లు కేవలం మూడు రోజుల్లోనే సెటిల్ అయ్యాయి. ఆటోమేషన్ ప్రక్రియను పెంచడం వల్లే ఇది సాధ్యమైందని అధికారులు చెబుతున్నారు.చాలా మందికి పాత కంపెనీల్లో పీఎఫ్ అకౌంట్లు ఉండిపోయి, వాటి వివరాలు తెలియక ఇబ్బంది పడుతుంటారు. అలాంటి వారి కోసం అనే కొత్త పోర్టల్‌ను లాంచ్ చేసింది. మీ పాత ఇన్ యాక్టివ్ అకౌంట్లను ఆధార్ ద్వారా లింక్ చేసుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది. అలాగే బ్యాంక్ అకౌంట్లను లింక్ చేయడానికి ఇప్పుడు యజమాని పర్మిషన్ కూడా అవసరం లేదు, మీరు నేరుగానే అప్‌డేట్ చేసుకోవచ్చు.మొత్తానికి కనీస పెన్షన్ పెంపుపై అధికారిక ప్రకటన వస్తే మాత్రం మధ్యతరగతి ఉద్యోగులకు , పెన్షనర్లకు అంతకంటే పెద్ద వార్త మరొకటి ఉండదు. డిజిటల్ సేవలు పెరుగుతుండటంతో పీఎఫ్ సేవలు ఇప్పుడు సామాన్యులకు మరింత చేరువయ్యాయి.

# బజాజ్ ఫైనాన్స్ గుడ్ న్యూస్ - మీ పొదుపుపై ఇక భారీ రాబడి




మెరుగైన రాబడుల కోసం చూస్తున్న ఇన్వెస్టర్లకు బజాజ్ ఫైనాన్స్ గుడ్ న్యూస్ చెప్పింది. మే 1 నుంచి అమల్లోకి వచ్చేలా ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కంపెనీలోకి కొత్త పెట్టుబడులను ఆకర్షించేందుకు ఈ మార్పులు చేసింది. ప్రధాన బ్యాంకులు తమ వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచుతున్న తరుణంలో, బజాజ్ ఫైనాన్స్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది. తమ ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా ఈ పెరిగిన వడ్డీ రేట్లు సరిపోతాయో లేదో ఇన్వెస్టర్లు ఇప్పుడు నిర్ణయించుకోవాల్సి ఉంటుంది.కొత్త రేట్ల ప్రకారం, కొన్ని ప్రత్యేక కాలపరిమితులపై గరిష్టంగా 7.40 శాతం వడ్డీ లభిస్తుంది. ముఖ్యంగా 33 నెలలు మరియు 44 నెలల కాలపరిమితి గల డిపాజిట్లపై సాధారణ ప్లాన్ల కంటే ఎక్కువ లాభం ఉంటుంది. సీనియర్ సిటిజన్లకు ఎప్పటిలాగే అదనంగా 0.25 శాతం (25 బేసిస్ పాయింట్లు) వడ్డీ లభిస్తుంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని తట్టుకుని, రిటైర్డ్ వ్యక్తులు తమ పొదుపుపై మంచి రాబడి పొందేందుకు ఇది దోహదపడుతుంది.సాధారణ కస్టమర్ల కోసం బజాజ్ ఫైనాన్స్ ఎందుకు వడ్డీ రేట్లు పెంచింది.ప్రస్తుతం మార్కెట్ పరిస్థితులు ఇన్వెస్టర్లకు కాస్త సవాలుగానే ఉన్నాయని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. చాలా పెద్ద కమర్షియల్ బ్యాంకులు 7 నుంచి 7.2 శాతం వడ్డీని మాత్రమే ఆఫర్ చేస్తున్నాయి. ఈ క్రమంలో బజాజ్ ఫైనాన్స్ మరింత ఆకర్షణీయమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది. సాధారణ బ్యాంక్ డిపాజిట్లతో పోలిస్తే ఎన్‌బీఎఫ్‌సీల్లో రిస్క్ కొంచెం ఎక్కువగా ఉన్నప్పటికీ, బజాజ్ ఫైనాన్స్‌కు ఉన్న హై క్రెడిట్ రేటింగ్స్ ఇన్వెస్టర్లకు భరోసానిస్తున్నాయి.స్మార్ట్ ఇన్వెస్టర్లు ఎప్పుడూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులతో రేట్లను పోల్చి చూస్తుంటారు. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు అధిక రాబడి కోరుకునే వారి కోసం 8 శాతానికి పైగా వడ్డీని ఇస్తుంటాయి. అయితే, బజాజ్ ఫైనాన్స్ భద్రత మరియు అధిక రాబడి మధ్య సమతుల్యతను పాటిస్తోంది. వివిధ కాలపరిమితులకు సంబంధించి కొత్త వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో కింద ఉన్న టేబుల్‌లో చూడవచ్చు. ఇప్పుడే డబ్బును డిపాజిట్ చేయడం ఎందుకు లాభదాయకమో ఇది స్పష్టం చేస్తుంది. ఇప్పుడే డబ్బును లాక్ చేయాలా అని చాలామంది ఆలోచిస్తుంటారు. రాబోయే నెలల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన వైఖరిని మార్చుకోవచ్చు. భవిష్యత్తులో వడ్డీ రేట్లు ఇంకా పెరుగుతాయేమోనని ఎఫ్‌డీ ఇన్వెస్టర్లు ఆశపడటం సహజం. అయితే, ప్రస్తుతం లభిస్తున్న 7.40 శాతం వడ్డీ రేటును ఇప్పుడే ఖరారు చేసుకోవడం వల్ల స్థిరమైన ఆదాయం లభిస్తుంది. ముఖ్యంగా నెలవారీ ఖర్చుల కోసం వడ్డీపై ఆధారపడే వారికి ఇది మంచి అవకాశం.ఎన్‌బీఎఫ్‌సీ డిపాజిట్లు సాధారణ సేవింగ్స్ ఖాతాల కంటే భిన్నంగా ఉంటాయి. బ్యాంకుల్లో ఉండే రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ వీటికి వర్తించదు. కానీ, బజాజ్ ఫైనాన్స్ వంటి అగ్రశ్రేణి సంస్థలకు సకాలంలో చెల్లింపులు చేసే బలమైన ట్రాక్ రికార్డ్ ఉంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా సులభంగా అకౌంట్ ఓపెన్ చేసే సదుపాయం ఉండటంతో యువ ఇన్వెస్టర్లు కూడా వీటి వైపు మొగ్గు చూపుతున్నారు.ఈ కొత్త వడ్డీ రేట్ల వల్ల సీనియర్ సిటిజన్లకు అత్యధిక ప్రయోజనం చేకూరుతుంది. 7.65 శాతం వడ్డీ రేటు రిటైర్డ్ వ్యక్తులకు చాలా ఆకర్షణీయంగా ఉంటుంది. వైద్య ఖర్చులు, రోజువారీ అవసరాలకు ఈ అదనపు ఆదాయం ఎంతో తోడ్పడుతుంది. స్టాక్ మార్కెట్ రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడని వృద్ధులు ఇలాంటి సురక్షితమైన డిపాజిట్లను ఎంచుకుంటారు. ఇందులో నెలవారీ లేదా త్రైమాసిక వడ్డీని పొందే వెసులుబాటు కూడా ఉంది.దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం సామాన్యుల పొదుపుపై ప్రభావం చూపుతోంది. సాధారణ సేవింగ్స్ ఖాతాలో డబ్బు ఉంచడం వల్ల దాని విలువ తగ్గే అవకాశం ఉంది. ఇలాంటి సమయంలో అధిక వడ్డీ ఇచ్చే ఫిక్స్‌డ్ డిపాజిట్లు రక్షణ కవచంలా పనిచేస్తాయి. నేడే మంచి వడ్డీ రేటును లాక్ చేసుకోవడం ద్వారా మీ సంపదను వేగంగా పెంచుకోవచ్చు. సురక్షితమైన మరియు అధిక రాబడి ఇచ్చే పథకాల్లో పెట్టుబడి పెట్టాలని ఆర్థిక నిపుణులు సూచిస్తుంటారు.బజాజ్ ఫైనాన్స్ తాజా నిర్ణయం రిటైల్ ఇన్వెస్టర్లకు ఒక గొప్ప అవకాశం. మార్కెట్ ఒడిదుడుకులతో సంబంధం లేకుండా మెరుగైన రాబడిని ఇది అందిస్తుంది. కొత్త ఇన్వెస్టర్లు తక్కువ మొత్తంతో కూడా తమ పెట్టుబడిని ప్రారంభించవచ్చు. వడ్డీ రేట్లు గరిష్ట స్థాయికి చేరుకున్న ఈ సమయంలో, ఇవి ఇన్వెస్టర్లకు ఒక సేఫ్టీ నెట్‌లా పనిచేస్తాయి. అయితే, దీర్ఘకాలిక డిపాజిట్లు చేసే ముందు మీ నగదు అవసరాలను ఒకసారి బేరీజు వేసుకోవడం మంచిది.

# స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లకు అలర్ట్! మే నెలలో మార్కెట్ మూత పడే రోజులివే




మీరు రెగ్యులర్‌గా షేర్ మార్కెట్‌లో ట్రేడింగ్ చేస్తున్నారా అయితే మీకు ఒక ముఖ్యమైన అప్‌డేట్. మే 1వ తేదీన భారతీయ స్టాక్ మార్కెట్ పని చేయదు. అవును, మీరు విన్నది నిజమే! మహారాష్ట్ర దినోత్సవం సందర్భంగా మన దేశంలోని ప్రధాన స్టాక్ ఎక్స్ఛేంజీలు అయిన దీాజు (బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్),(నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్) రెండూ మూసివేసి ఉంటాయి. చాలా మందికి ఒక సందేహం ఉంటుంది. కేవలం షేర్ల కొనుగోలు, అమ్మకాలు మాత్రమే ఆగుతాయా అని. కానీ, మే 1న ఈక్విటీ సెగ్మెంట్ మాత్రమే కాదు, డెరివేటివ్స్, కరెన్సీ డెరివేటివ్స్, సెక్యూరిటీస్ లెండింగ్ అండ్ బారోయింగ్, ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీట్స్ వంటి అన్ని విభాగాల్లోనూ ట్రేడింగ్ పూర్తిగా నిలిచిపోతుంది. అంటే ఆ రోజు మీరు ఎలాంటి ఆర్డర్లు ప్లేస్ చేయలేరు.కమోడిటీ మార్కెట్‌లో ట్రేడింగ్ చేసే వారికి కొంత ఊరట ఉంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ ఉదయం సెషన్‌లో (ఉదయం 9 నుండి సాయంత్రం 5 వరకు) మూసి ఉంటుంది. అయితే, సాయంత్రం సెషన్‌లో మాత్రం ట్రేడింగ్ మళ్లీ మొదలవుతుంది. అంటే రాత్రి 5:00 గంటల నుండి 11:30 గంటల వరకు మీరు యధావిధిగా ట్రేడింగ్ చేసుకోవచ్చు.మే నెలలో కేవలం మే 1 మాత్రమే కాకుండా, మే 28న 'బక్రీద్' (ఈద్-ఉల్-అధా) సందర్భంగా కూడా స్టాక్ మార్కెట్ కు సెలవు ప్రకటించారు. కాబట్టి మే నెలలో ట్రేడర్లకు రెండు అదనపు సెలవులు దొరుకుతున్నాయన్నమాట. ఈ లోపు మార్కెట్ ఒడిదుడుకులను గమనిస్తూ మీ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ సిద్ధం చేసుకోండి.మే 2026 నెలలో ట్రేడింగ్ చేసేవారికి పండుగ సెలవులతో పాటు వారాంతపు సెలవులు కూడా కలిసి వస్తున్నాయి. అయితే పండుగ సెలవు రోజుల్లో అంటే మే 1వ తేదీ శుక్రవారంతోపాటు మే 28వ తేదీ గురువారం రోజున ఈక్విటీ, డెరివేటివ్స్ , సెక్యూరిటీస్ లెండింగ్ వంటి అన్ని విభాగాల్లో లావాదేవీలు నిలిచిపోతాయి.అయితే, కమోడిటీ మార్కెట్ ట్రేడర్లు మాత్రం ఒక విషయం గమనించాలి; మే 1న ఉదయం సెషన్ మాత్రమే సెలవు ఉంటుంది, సాయంత్రం సెషన్‌లో ట్రేడింగ్ యధావిధిగా కొనసాగుతుంది. ఇక సాధారణంగా వచ్చే శని, ఆదివారాలు (మే 2, 3, 9, 10, 16, 17, 23, 24, 30, 31) కలుపుకుని ఈ నెలలో మొత్తం 12 రోజులు మార్కెట్ పనిచేయదు. మే నెల తర్వాత మళ్ళీ జూన్ 26వ తేదీన మొహర్రం సందర్భంగా స్టాక్ ఎక్స్ఛేంజీలకు సెలవు ఉంటుంది. కాబట్టి ఇన్వెస్టర్లు ఈ తేదీలను బట్టి తమ ట్రేడింగ్ ప్లాన్ సిద్ధం చేసుకోవడం మంచిది.

# హైదరాబాద్ మెట్రో ఇక ప్రభుత్వానిదే



హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా తన చేతుల్లోకి తీసుకుంది. దీంతో ఎల్ అండ్ టీ (ఎల్&టి) సంస్థతో ఉన్న సుదీర్ఘ భాగస్వామ్యం ముగిసింది. నగరవాసులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇకపై రైళ్ల సంఖ్య పెరగడంతో పాటు టికెట్ ధరలు కూడా తగ్గుతాయని ప్రయాణికులు ఆశిస్తున్నారు. భాగ్యనగర ప్రజా రవాణా వ్యవస్థలో ఇది ఒక కీలక మలుపు.మెట్రో కార్యకలాపాలు, భవిష్యత్తు ప్రణాళికలపై ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికే పూర్తి నియంత్రణ ఉంటుంది. ప్రైవేట్ భాగస్వామి ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను పరిష్కరించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. కొత్త మెట్రో లైన్ల పనులు వేగవంతం కావడంతో పాటు మెరుగైన రూట్లు అందుబాటులోకి వస్తాయని ప్రజలు భావిస్తున్నారు. ప్రభుత్వమే నేరుగా పర్యవేక్షించడం వల్ల సామాన్యుల అవసరాలకు ప్రాధాన్యత లభిస్తుంది. ముఖ్యంగా ఆఫీసులకు వెళ్లేవారి ఇబ్బందులు తొలగడంతో పాటు శివారు ప్రాంతాలకు కనెక్టివిటీ పెరుగుతుంది.మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో టికెట్ ధరల తగ్గింపుపై సర్వత్రా చర్చ జరుగుతోంది. సామాన్యులకు ఊరటనిచ్చేలా ప్రభుత్వం త్వరలోనే చార్జీలను తగ్గించే అవకాశం ఉంది. గతంలో ప్రైవేట్ నిర్వహణలో ధరలు ఎక్కువగా ఉండటంతో ప్రయాణికులు అసంతృప్తిగా ఉండేవారు. కొత్త ధరల విధానం అమల్లోకి వస్తే విద్యార్థులు, ఉద్యోగులకు భారీగా డబ్బు ఆదా అవుతుంది. రోడ్లపై ట్రాఫిక్ తగ్గించి, ఎక్కువ మంది మెట్రోను వాడేలా చేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం. తక్కువ ధరలు అందుబాటులోకి వస్తే మెట్రో ప్రయాణికుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతుంది.ప్రభుత్వ నిర్ణయంతో మెట్రో రెండో దశ (ఫ్రాష్టుంవ 2) విస్తరణ పనులు వేగవంతం కానున్నాయి. ముఖ్యంగా ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీపై ప్రభుత్వం దృష్టి సారించింది. దీనివల్ల దూర ప్రాంతాల్లో ఉండేవారికి ప్రయాణ సమయం భారీగా తగ్గుతుంది. పెరుగుతున్న నగర జనాభాకు అనుగుణంగా మెట్రో నెట్‌వర్క్‌ను పెంచడం ఇప్పుడు అనివార్యం. కొత్త లైన్లు అందుబాటులోకి వస్తే కాలుష్యం తగ్గడమే కాకుండా ట్రాఫిక్ కష్టాలు కూడా తీరుతాయి. మెరుగైన రైలు అనుసంధానం హైదరాబాద్‌ను నివసించడానికి మరింత అనువైన నగరంగా మారుస్తుంది.కొత్త మెట్రో టీమ్ ప్రధాన లక్ష్యం ఎయిర్‌పోర్ట్ లింక్ ప్రాజెక్టును పూర్తి చేయడం. ప్రధాన వ్యాపార కేంద్రాల నుంచి విమానాశ్రయానికి నేరుగా కనెక్టివిటీ ఏర్పడనుంది. మెట్రో స్టేషన్ల సమీపంలో రియల్ ఎస్టేట్ ధరలు పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే చాలా మంది స్టేషన్ల పరిసరాల్లో భూములు కొనుగోలు చేస్తున్నారు. మెరుగైన రవాణా సౌకర్యాలు ఎప్పుడూ స్థానిక ఇళ్లు, ఆఫీసుల విలువను పెంచుతాయి. ఈ ధోరణి స్థానిక ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయనుంది.కరోనా మహమ్మారి తర్వాత ఎల్ అండ్ టీ సంస్థ భారీ నష్టాలను చవిచూసింది. అప్పుల భారం పెరగడంతో మెట్రో నిర్వహణ వారికి కష్టతరంగా మారింది. ఈ నేపథ్యంలో మెట్రోను ఒక బలమైన ప్రజా ఆస్తిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ నిర్ణయం ప్రతిరోజూ మెట్రోలో ప్రయాణించే వారికి భరోసానిస్తుంది. ప్రభుత్వ నిధులతో మెట్రో వ్యవస్థకు స్థిరత్వం లభిస్తుంది. ప్రభుత్వ యాజమాన్యంలో ఉండటం వల్ల కీలక ప్రాజెక్టుల్లో దీర్ఘకాలిక పెట్టుబడులకు ఆస్కారం ఉంటుంది. ప్రయాణికుల అనుభూతిని మెరుగుపరిచేందుకు మరిన్ని కొత్త ఫీచర్లను జోడించాలని ప్రభుత్వం భావిస్తోంది. త్వరలోనే అదనపు కోచ్‌లు, స్టేషన్లలో మెరుగైన వసతులు కల్పించనున్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారు. మెట్రోను బస్సులతో అనుసంధానించడం ద్వారా ప్రయాణం మరింత సులభతరం కానుంది. హైదరాబాద్‌ను ఒక గ్లోబల్ సిటీగా మార్చే క్రమంలో అత్యాధునిక సాంకేతికతతో మెట్రోను మరింత సురక్షితంగా తీర్చిదిద్దనున్నారు.ప్రభుత్వ పర్యవేక్షణలో హైదరాబాద్ మెట్రో భవిష్యత్తు ఆశాజనకంగా కనిపిస్తోంది. నిధుల విడుదల, అనుమతులు వేగంగా లభించడం వల్ల మెట్రో నెట్‌వర్క్ శరవేగంగా విస్తరిస్తుంది. తక్కువ ధరకే ప్రయాణం, నగరంలోని ప్రతి మూలకు మెట్రో సౌకర్యం కలగాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం నగరాభివృద్ధికి బాటలు వేయడమే కాకుండా రాబోయే తరాలకు ఎంతో మేలు చేస్తుంది.

# 2025 సంవత్సరానికి ఎలాన్ మస్క్ వేతన ప్యాకేజీ రూ.15 లక్షల కోట్లు

**158 బిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీగా రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొన్న కంపెనీ**

**పనితీరు విషయంలో లక్ష్యాలను నెరవేరితేనే మస్క్‌కు మొత్తం అందుతుంది**

**టెస్లా బోర్డు ఆమోదిస్తే 26 బిలియన్ డాలర్లు**



టెస్లా ఇంక్ అధినేత ఎలాన్ మస్క్ 2025 ఆర్థిక సంవత్సరానికి గాను 158 బిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీని పొందారు. ఈ మేరకు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఆయన ప్యాకేజీని కంపెనీ పేర్కొంది. భారత కరెన్సీలో ఇది దాదాపు రూ.15 లక్షల కోట్లు. ఎలాన్ మస్క్ నెలవారీ వేతనంగా ఎలాంటి మొత్తాన్ని పొందడం లేదు. స్టాక్ అవార్డులు, ఇతరత్రా రూపంలో పారితోషిక ప్యాకేజీని అందుకుంటారు. ఈ క్రమంలో గత సంవత్సరానికి గాను ఆయన ప్యాకేజీని టెస్లా ప్రకటించింది.అయితే ప్రకటించిన మొత్తంతో పోలిస్తే ఆయన పొందే విలువలై చాలా వ్యత్యాసం ఉంటుందని కూడా టెస్లా తన ఫైలింగ్‌లో తెలిపింది. కంపెనీ పనితీరు ఆధారిత పారితోషికం విలువ 132 బిలియన్ డాలర్లుగా ఉంది. పనితీరు విషయంలో కంపెనీ నిర్దేశించిన లక్ష్యాలు నెరవేరితేనే ఈ మొత్తం మస్క్‌కు అందుతుంది. అలాగే ప్యాకేజీలో మిగతా 26 బిలియన్ డాలర్లు కూడా టెస్లా బోర్డు ఆమోదిస్తేనే అందుతుంది.

# వాణిజ్య గ్యాస్‌పై భారీ వాత..

# సిలిండర్‌పై రూ.993 పెంపు

**ఢిల్లీలో రూ.3,071కి చేరిన 19 కేజీల సిలిండర్ ధర**

**గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరల్లో లేని మార్పు**

**హోటళ్లు, రెస్టారెంట్లపై గణనీయంగా పెరగనున్న నిర్వహణ వ్యయం**

**అంతర్జాతీయ పరిణామాలే ధరల పెంపునకు కారణం**



వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధర భారీగా పెరిగింది. 19 కేజీల కమర్షియల్ సిలిండర్‌పై చమురు మార్కెటింగ్ సంస్థలు (ఓఎంసీలు) ఏకంగా రూ.993 మేర పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ఈ ధరలు నేటి నుంచి (మే 1) 2026 అమల్లోకి వచ్చాయి. అయితే, గృహ వినియోగదారులకు ఊరట కల్పిస్తూ 14.2 కేజీల డొమెస్టిక్ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు చేయలేదు.పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభ పరిస్థితులు, అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరగడమే ఈ పెంపునకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ తాజా పెంపుతో ఢిల్లీలో 19 కేజీల వాణిజ్య సిలిండర్ ధర రూ.3,071.50కి చేరింది. భారత్ తన ఎల్పీజీ అవసరాల్లో సుమారు 60 శాతం దిగుమతులపైనే ఆధారపడుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ ధరల ప్రభావం అధికంగా ఉంటోంది.ఈ ధరల పెంపుతో హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర వాణిజ్య సంస్థలపై నిర్వహణ భారం మరింత పెరగనుంది. పెరిగిన ఈ భారాన్ని వ్యాపారులు వినియోగదారులకు బదిలీ చేసే అవకాశం ఉందని, ఫలితంగా బయట ఆహార పదార్థాల ధరలు పెరగొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఫిబ్రవరి నుంచి వాణిజ్య సిలిండర్‌పై ధర పెరగడం ఇది మూడోసారి కావడం గమనార్హం.మరోవైపు, అంతర్జాతీయంగా ఒత్తిడి ఉన్నప్పటికీ సామాన్యులకు ఉపశమనం కల్పిస్తూ గృహ వినియోగ ఎల్పీజీతో పాటు పెట్రోల్, డీజిల్ ధరలను కూడా కేంద్రం యథాతథంగా ఉంచింది. విమానయాన ఇంధనం (ఏటీఎఫ్) ధరల్లో కూడా మార్పు చేయలేదు. చమురు సంస్థలు ప్రతి నెలా ఒకటో తేదీన ధరలను సమీక్షిస్తుంటాయి. తదుపరి సమీక్ష జూన్ 1న జరగనుంది.

# స్వల్పంగా పెరిగిన బంగారం ధరలు,



భారత్‌లో బంగారం, వెండి ధరలు ఏప్రిల్ 30, ఉదయం ట్రేడింగ్‌లో ఒడిదొడుకులతో సాగుతున్నాయి.బంగారం ధర స్వల్పంగా పెరిగినప్పటికీ, రూ. 1.50 లక్షల మార్కు కంటే తక్కువగానే ట్రేడ్ అవుతోంది. మరోవైపు, వెండి ధర రూ. 1,300కు పైగా పెరిగి, దాదాపు రూ. 2,34,500 వద్ద ట్రేడ్ అవుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఇదే ధోరణి కనిపిస్తోంది. స్పాట్ గోల్డ్ 0.2% పెరిగి సుమారు వి4,550 వద్ద ఉండగా, స్పాట్ సిల్వర్ 1% లాభపడి ఔన్సుకు వి72 సమీపంలో ఉంది.అయితే, ముడి చమురు ధరలు పెరగడం వల్ల బంగారం లాభాలు పరిమితంగా ఉన్నాయి. యూఎస్ డబ్ల్యూటీఐ క్రూడ్ ఆయిల్ 2.4% పెరిగి బ్యారెల్‌కు వి109.5 సమీపంలో ట్రేడ్ అవుతుండగా, బ్రెంట్ క్రూడ్ ఆయిల్ దాదాపు 3% ఎగబాకి బ్యారెల్‌కు వి114 వద్ద ఉంది. అదే సమయంలో, యూఎస్ డాలర్ ఇండెక్స్ కూడా 99 మార్కు వద్ద కదలాడుతోంది.తీవ్రమవుతున్న ఇంధన సంక్షోభం కారణంగా ద్రవ్యోల్బణం భయాలు పెరిగాయి. దీంతో 2026లో సెంట్రల్ బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తాయన్న ఆశలు దూరమవుతున్నాయి. ఈ కారణంతోనే జూవీజుశలో బంగారం ధర నెల రోజుల కనిష్టానికి దగ్గరగా ఉంది.ఇరాన్ అణు ఒప్పందానికి అంగీకరించే వరకు ఆ దేశంపై నావికా దిగ్బంధనాన్ని కొనసాగిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. అయితే, ఆర్థిక ఒత్తిడి, అంతర్గత విభేదాల ద్వారా తమ దేశాన్ని లొంగదీసుకోవడానికి ట్రంప్ ప్రయత్నిస్తున్నారని టెహ్రాన్ ఆరోపించింది. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఈ వివాదం, స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్ దాదాపు మూసివేతకు గురవడం వంటి పరిణామాలు ప్రపంచ మార్కెట్లను అనిశ్చితికి గురిచేశాయి. ట్రేడింగ్ ఎకనామిక్స్ ప్రకారం, ఈ పరిణామాలతో ట్రేడర్లు ఈ ఏడాది వడ్డీ రేట్ల కోతపై అంచనాలను తగ్గించుకున్నారు. దానికి బదులుగా, 2027 నాటికి వడ్డీ రేట్ల పెంపు ఉండొచ్చనే అవకాశాలను పరిగణనలోకి తీసుకుంటున్నారు.యూఎస్ ఫెడరల్ రిజర్వ్ తాజా పాలసీ నిర్ణయాలు కూడా కమోడిటీ మార్కెట్ ట్రెండ్‌పై ప్రభావం చూపుతున్నాయి. ఏప్రిల్ 29న, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేట్లను వరుసగా ఐదోసారి యథాతథంగా 3.5% - 3.75% వద్ద ఉంచింది. అయితే, ఏప్రిల్ 29 నాటి సమావేశంలో ఖీూవీజ కమిటీలో 8-4 ఓట్ల తేడాతో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. 1992 తర్వాత ఈ స్థాయిలో వ్యతిరేకత రావడం ఇదే తొలిసారి. ఇదే జెరోమ్ పావెల్‌కు చివరి పాలసీ సమావేశం అవుతుందని చాలా మంది భావించినప్పటికీ, తాను ఫెడ్ బోర్డులో గవర్నర్‌గా కొనసాగుతానని ఆయన ప్రకటించారు.

